ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 25, సెప్టెంబర్ 2023 16 పేజీలు




2వ పేజీలో...

# నేడు తుమ్మల రాక

ఖమ్మం, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీలోకి చేరిన తర్వాత తొలిసారి మాజీ మంత్రి తుమ్మల నేడు జిల్లాకు రానున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం రూరల్ మండలం శ్రీసిటీలోని తుమ్మల నివాసం నుండి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వరకు ప్రదర్శన నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో





## పరీక్ష రద్దుతో..

# పరేషాన్

### కష్టపడి చదివినా దక్కని ఫలితం

**అధికారుల తప్పిదాలపై అభ్యర్థుల ఆగ్రహం**

ప్రభాతవార్త, ఖమ్మం : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టిఎస్‌పిఎస్‌సి) పోటీ పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమైందనే విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. పేపర్ల లీకేజి ఒకవైపు పరీక్షల నిర్వహణలో అనుసరించాల్సిన విధానాలు సరిగా లేకపోవడం తదితర కారణాలతో అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయారు. వేలాది రూపాయలు వెచ్చించి కోచింగ్‌లు తీసుకున్నారు. పుస్తకాలతో రెండుమూడేండ్లుగా కుస్తీలు పట్టారు. నిరంతరం ప్రిపరేషన్‌పై దృష్టి సారించారు. ఎలాగైనా ఉద్యోగం సంపాదించాలని కుతూహలంతో రేయింబవళ్లు కష్టపడి చదివారు. ఉన్నత ఆశయంతో పరీక్షలు రాయగా గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల అభ్యర్థులు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తప్పుపడుతున్నారు. ప్రభుత్వం, టిఎస్‌పిఎస్‌సి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరుస రద్దులతో అభ్యర్థులు నిరాశనిస్పృహలకు గురయ్యారు.

2వ పేజీలో...

## ‘కత్తులతో’ పొడుచుకున్నవారే మీ ముందుకొస్తున్నారు!

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే సండ్ర**

**తుమ్మల - పొంగులేటిని టార్గెట్ చేసిన ఎమ్మెల్యే**

సత్తుపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త: గత అసెంబ్లీ ఎన్నికలో ఆధిపత్యం చెలాయించడం కోసం ఒకరిపై ఒకరు ఎత్తులు వేసుకొని ఓడిపోవడానికి గల కారణమైన వారు ప్రస్తుతం కాంగ్రెస్‌లో చేరి మీ ముందుకు వస్తున్నారని మాజీ మంత్రి తుమ్మల,

2 లో..



## గోవిందాపురంలో ఇరువర్గాల ఘర్షణ

**పలువురికి గాయాలు**

**గ్రామంలో ఉద్రిక్తత వాతావరణ పరిస్థితి**

**రంగంలోకి దిగిన పోలీసులు**

3వ పేజీలో...

## పన్ను మినహాయింపుపై నేడు అవగాహన సదస్సు

ఖమ్మం, ప్రభాతవార్త

పన్ను మినహాయింపులో కొత్త, సవరించిన నిబంధనలపై సోమవారం అవగాహన నిర్వహించనున్నారు. ఫారం 10ఎ దాఖలు చేయడానికి ఈ నెల 30 వరకు గడువు పొడిగింపుపై అవగాహన కల్పించేందుకు ఖమ్మంలోని లేక్ వ్యూ క్లబ్(సీక్వెల్ రిసార్ట్స్)లో ఈ సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు ఆదాయపు పన్ను కమిషనర్ బి బాలకృష్ణ, ఐఆర్ఎస్ జాయింట్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కం ట్యాక్స్ వి కోటేశ్వరమ్మ ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం ప్రభుత్వానికి ఇష్టం లేదు

**అన్ని జిల్లాల్లో లేని అనుమతులు ఖమ్మంలోనే ఎందుకు ?**

**30 లోపు అధికారిక స్పందన రాకుంటే ఆందోళన చేపడతాం : సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



16 లో..

## ఇదెక్కడి న్యాయం ?

**ఆర్అండ్‌బిలో అటవిక రాజ్యం**

**పనులు చేయించుకున్నారు -బిల్లులు ఎగ్గొట్టారు**

**ఏళ్ళు గడుస్తున్నా దిక్కులేని దుస్థితి**

**గగ్గోలు పెడుతున్న కాంట్రాక్టర్లు**





16 లో..

# పరీక్ష రద్దుతో పరేషాన్

మొదటి పేజీ తరువాయి

అధికారులు ఈ విషయంలో పరీక్షల నిర్వహణకు సంబంధించి నియమనిబంధనలు అమలు చేయకపోవడం పట్ల పరీక్షను హైకోర్టు రద్దు చేయాల్సి వచ్చిందని అభ్యర్థులు పేర్కొంటున్నారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ హైకోర్టు రద్దు చేయడం వెనుక అనేక కారణాలున్నాయి. పలు కారణాలను చూపుతూ టిఎస్‌పిఎస్‌సి నిర్లక్ష్యంపై హైకోర్టు స్పష్టతనిచ్చింది. ఒకసారి రద్దయితే రెండవసారైనా ఎంతో పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాల్సిన అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహించారనే విషయాన్ని అభ్యర్థులతో పాటు విద్యావంతులు, మేధావులు, అధికారుల అసమర్థతను వెలెత్తి చూపుతున్నారు. ఈ ఏడాది జూన్ 11న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో చోటుచేసుకున్న లోపాలను సూచిస్తూ పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించగా వాస్తవాలను పరిశీలించిన కోర్టు పరీక్ష రద్దు చేస్తున్నట్లు తీర్పునిచ్చింది. ఒఎంఆర్ షీటుపై అభ్యర్థుల ఫోటోలు లేకపోవడం అక్రమాలు జరిగే అవకాశం ఉందని కోర్టు అభిప్రాయపడింది. బయోమెట్రిక్ తీసుకోకపోవడం వెబ్ నోట్ కౌంటర్‌లో అభ్యర్థుల సంఖ్య వేర్వేరుగా ఉండడం అనర్హులతో మెరిట్ అభ్యర్థులు మెయిన్స్ అర్హత కోల్పోతారని పేర్కొంటూ ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేస్తున్నట్లు హైకోర్టు పేర్కొంది. తగిన జాగ్రత్తలు తీసుకొని తిరిగి పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, టిఎస్‌పిఎస్‌సిని హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో అప్పిలు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. జూన్ 13న పలువురు అభ్యర్థులు పరీక్ష నిర్వహణలో నెలకొన్న లోపాలు సవరించాలని టిఎస్‌పిఎస్‌సి అధికారులకు వినతిపత్రం అందచేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో కోర్టును ఆశ్రయించారు. దీంతో సమస్య మొదటికొచ్చింది. అభ్యర్థుల హాల్‌టికెట్ల మీద ఉన్న సంతకాలు ఒఎంఆర్ షీట్‌పై చేసిన సంతకాలు తేడా ఉన్నప్పటికీ పరీక్షలకు అనుమతించారని అభ్యర్థులు కోర్టును ఆశ్రయించడానికి మరో కారణంగా చెప్పవచ్చు. రాష్ట్ర వ్యాప్తంగా 2,33,248 మంది అభ్యర్థులకు సంబంధించిన సమస్యల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహించారని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రిలిమ్స్‌లో అర్హత పొందిన వారు మెయిన్స్‌కు ఎంపిక అవుతారు. పరీక్ష నిర్వహణలో లోపాల కారణంగా మెరిట్ అభ్యర్థులు మెయిన్స్‌కు ఎంపిక కాకుండా నష్టపోయే అవకాశముంది. ప్రిలిమ్స్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించామని ఒకవైపు అధికారులు అంటున్నారు. పరీక్ష రద్దు అభ్యర్థుల్లో కలకలం రేపుతోంది. ఎంతోకాలం శ్రమించి చదువుకొని ఉద్యోగాలు వస్తాయని ఆశించిన వారికి నిరాశే ఎదురైంది. వేలాది రూపాయలు వెచ్చించి కోచింగ్‌లు తీసుకుంటే బూడిదలో పోసిన పన్నీరైందని వాపోతున్నారు. ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగాలకు సెలవులు పెట్టి ప్రిలిమ్స్ పరీక్షకు ప్రిపేర్ కాగా రద్దు కావడంతో ఆవేదన చెందుతున్నారు. తిరిగి ఈ పరీక్ష నిర్వహించేందుకు సమయం పట్టే అవకాశం ఉంది. ఈలోపు అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వస్తే మరింత జాప్యం జరిగి అభ్యర్థులు నష్టపోనున్నారు. ప్రస్తుతం దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం అసమర్థత, టిఎస్‌పిఎస్‌సి అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని ఒకవైపు బిజెపి, మరోవైపు కాంగ్రెస్, బిఎస్‌పి, వామపక్ష పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు. టిఎస్‌పిఎస్‌ని ప్రక్షాళన చేయాలంటున్నారు. కోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు అని విమర్శిస్తున్నారు. ప్రిలిమ్స్ రద్దుతో నష్టపోయిన ఒక్కొక్క అభ్యర్థికి రూ.లక్ష పరిహారం చెల్లించాలని ఆయా పార్టీల నాయకులు కోరుతున్నారు. ఈ విషయమై ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు కూడా చేపట్టనున్నట్లు వారు స్పష్టం చేశారు. నిరుద్యోగుల పక్షాన నిలబడి సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాడుతామన్నారు. మళ్లీ పరీక్ష అంటేనే అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. మొదట నిర్వహించిన పరీక్షలో ఐదు ప్రశ్నలు, రెండవసారి నిర్వహించిన పరీక్షలో ఏడు ప్రశ్నలు తొలగించారు. ఒకసారి పేపర్ లీకైంది. ప్రతి సారి లోపాలు చోటు చేసుకోవడంతో అభ్యర్థులు మళ్లీ పరీక్ష రాయాలంటే గుబులు చెందుతున్నారు. అధికారులు సమర్థవంతంగా పకడ్బందీగా పరీక్ష నిర్వహిస్తారనే నమ్మకాన్ని అభ్యర్థులు కోల్పోయారు. ఏమి చేయాలో పాలుపోక అయోమయంలో పడ్డారు. ఇంతదాకా వచ్చిన తరువాత మధ్యలో వదిలేస్తే ఎలా అని ఆలోచిస్తూ తిరిగి పరీక్షకు సిద్ధం కాక తప్పదంటున్నారు. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల అభ్యర్థులకు నష్టపరిహారం చెల్లించాలని ఆందోళనలు చేపడుతున్నారు. కరీంనగర్ జిల్లాలో ఎబివిపి కార్యకర్తలు ఆందోళన చేపట్టగా పోలీసులు అరెస్టులు చేశారు. ఖమ్మం జిల్లాలో బిఎస్‌పి నాయకులు ఆందోళనలు చేపట్టారు. అభ్యర్థులకు న్యాయం చేయాలని నష్టపరిహారం చెల్లించాలని టిఎస్‌పిఎస్‌సి అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయా పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ప్రిలిమ్స్ రద్దుతో ఏదిఏమైనప్పటికీ అభ్యర్థులు తిగిరి పరీక్ష రాయక తప్పదు.

# ‘ కత్తులతో’ పొడుచుకున్నవారే మీ ముందుకొస్తున్నారు...!

(మొదటి పేజీ తరువాయి..)

పొంగులేటి శ్రీనివాసరెడ్డిలపై పరోక్షంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చలోక్తి విసిరారు. మీ ముందుకు వచ్చే నాయకులు ఒకే పార్టీలో ఉండి కత్తులతో దూసుకొని ఓడించుకొని ఇప్పుడు ఒక్కటై కుర్చీలమీద ద్యాసతో మీ ముందుకు వస్తున్నారని అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఆదివారం సత్తుపల్లి లక్ష్మీ ప్రసన్న హాలులో నియోజకవర్గ పరిధిలోని 202 మంది లబ్ది దారులకు రూ. 1 కోటి 3 లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేతుల మీదుగా అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పేదరికమే గీటురాయిగా కులమతాలకు, రాజకీయలకు అతీయుతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు చేయడంలో దేశంలోనే రాష్ట్రం ముందజలో ఉందని ఆయన అన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలైన కళ్యాణలక్ష్మీ, షాదీ ముబాకర్, రైతు బంధు, దళిత బంధు, సీఎం సహాయనిధి తదితర పథకాలెన్నో అమలు చేస్తున్నామని ఇలాంటి పథకాలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రమైన కర్నాటకలో దమ్ముంటే అమలు చేసి చూపిచాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. 6 పథకాల పేరుతో కాంగ్రెస్ నాయకులు మీ ముందుకు వస్తున్నారని, ఈ పథకాలు అమలు చేయాలంటే రూ. 2 లక్షల 95వేల కోట్లు ఖర్చు అవుతుందని, ఈ పథకాల యొక్క హామీ సాద్యమయ్యే పని కాదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కుర్చీ మీద ఉన్న ప్రేమ అభివృద్ధి మీద లేదని,అభివృద్ధి పై ప్రేమ ఉంటే వారు పాలించే రాష్ట్రాలలో అమలు చేసి చూపించాలని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు రాజకీయ కోణంలో అమలు చేయడం లేదని, పేదరికమే దృష్టిలో పెట్టుకొని అమలు చేస్తున్న పథకాల పట్ల లబ్దిదారులు సంతృప్తిగా ఉన్నారని ఆయన అన్నారు.

**నెలాఖరున సత్తుపల్లి రానున్న మంత్రి కేటీఆర్ :**

సత్తుపల్లిలో రూ. 90 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడానికి ఈనెలాఖరున పురపాలక, ఐటీ శాఖల మంత్రి కేటీఆర్ రానున్నట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్,, ఆత్మ చైర్మన్ వనమా వాసు, డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, డిసిసిబి డైరెక్టర్‌లు చల్లగుల్ల కృష్ణయ్యలు, మోదుగు పుల్లారావు, సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు ఎంపీపీలు దొడ్డా హైమావతి శంకర్‌రావు, లక్కినేని అలేఖ్య, పగుట్ల వెంకటేశ్వరరావు, కొత్తూరు సర్పంచ్ ఒగ్గు విజయలక్ష్మీ శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు,బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, వీరపనేని రాధిక బాబి, షేక్.చాంద్‌పాషా, అనీల్, విజయలక్ష్మీ, నియోజకవర్గంలోని పలు మండలాల ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఓటర్‌లకు సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత బీఎల్‌వోలదే

**-ఆర్డీవో మంగీలాల్**

భద్రాచలం ప్రభాతవార్త:



త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో పోలింగ్ స్టేషన్‌లు ఓటర్‌లు అందరికీ సదుపాయంగా ఉండే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేయవలసిన బాధ్యత సంబంధిత బిఎల్‌ఓలపై ఉందని భద్రాచలం ఆర్డిఓ మంగీలాల్ అన్నారు. ఆదివారం 119 భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం పోలింగ్ స్టేషన్‌లను ఆయన పరిశీలించారు. మొత్తం 27 పోలింగ్ స్టేషన్‌లో గాను 20 పోలింగ్ స్టేషన్‌లను ఆయన పరిశీలించి, పోలింగ్ స్టేషన్‌లలో ఓటర్ల ఒకరకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు అలాగే దివ్యాంగుల కొరకు ర్యాంపులు ఏర్పాట్లు ఆయన పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ.. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో విద్యుత్ సౌకర్యం, మంచినీటి సదుపాయం ఓటర్లు కూర్చునే విధంగా సౌకర్యాలు కల్పించాలని, వర్షం వస్తే గనక తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే మెడికల్ క్యాంపు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. సంబంధిత బిఎల్‌ఓలు ఇప్పటి నుండే పోలింగ్ స్టేషన్‌లో అన్ని సౌకార్యలు సక్రమంగా ఉన్నవి లేనివి తెలుసుకొని దానికి సంబంధించిన సమాచారం తమ కార్యాలయానికి తెలియజేయాలని అన్నారు. ప్రస్తుతం 20 పోలింగ్ స్టేషన్‌లో సౌకర్యాలు సంతృప్తి కారంగా ఉన్నాయని అన్నారు. ముందుగా చర్ల మండలంఓలని జగన్నాథపురం పోలింగ్ స్టేషన్‌లో సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిటి అపకక రమేష్, సంబంధిత బిఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు తుమ్మల రాక

(మొదటి పేజీ తరువాయి..)

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, మాజీ మంత్రి రేణుకా చౌదరి, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్, ఖమ్మం టౌన్ ప్రెసిడెంట్ జావీద్ తదితరులు పాల్గొననున్నారు.

# కమ్యూనిజాన్ని వ్యాప్తి చేసిన చిరస్మరణీయుడు భూపతిరావు

**-కూనంనేని**

**-భారత స్వతంత్ర్య ఉద్యమంలో భూపతిరావుది కీలక పాత్ర : ప్రముఖులు**

**-హై కోర్టు న్యాయమూర్తి నగేష్ ఆధ్వర్యంలో భూపతిరావు ప్రథమవర్ధంతి సభ**

భద్రాచలం ప్రభాతవార్త:





పాలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, స్వాతంత్ర్య సమరయోధులు, భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ కార్యవర్గ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ మాజీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి భీమాపాక భూపతిరావు ప్రథమ వర్ధంతి సభ భద్రాచలంలో ఆదివారం నిర్వహించారు. భీమపాక భూపతిరావు కుమారుడు హైకోర్టు న్యాయమూర్తి నగేష్ ఆధ్వర్యంలో ప్రథమ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా హైకోర్టు న్యాయమూర్తి వేణుగోపాలరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు పొదెం వీరయ్య, భద్రాచలం బీఆర్ఎస్ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులు హాజరయ్యారు. హైకోర్టు న్యామూర్తి భీమపాక నగేష్ వారి కుటుంబ సభ్యులతో పాటు ప్రముఖులు, న్యాయవాదులు, రాజకీయవేత్తలు, పట్టణవాసులు భీమపాక భూపతిరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబ శివరావు మాట్లాడుతూ.. భూమి కోసం భుక్తి కోసం పేదలు పడుతున్న కష్టాలను కల్లారా చూసిన ఆయన అనేక భూ పోరాటాలు నిర్వహించి, నిరుపేదలకు భూ పంపిణీ చేశారని చెప్పారు. సైకిళ్ల మీద వందల కిలోమీటర్లు ప్రయాణం చేసి గ్రామాల్లో తిరుగుతూ ఎన్నో నిర్భందాలను ఎదుర్కొంటు కమ్యూనిజాన్ని వ్యాప్తి చేసిన చిరస్మరనీయుడు భీమపాక భూపతిరావు అని అన్నారు. అప్పట్లో ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గంగా ఉన్న పాలేరు నుండి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారని తెలిపారు. చిన్ననాటి నుండి దేశభక్తిని పునికిపుచ్చుకున్న ఆయన భారత స్వతంత్ర్య ఉద్యమంలో తన పాత్రను పోసించారని చెప్పారు. భౌతికంగా ఆయన మధ్య లేకున్నా ఆయన సాధించిన విజయాలు భూపతిరావుని నిరంతరం చిరంజీవిగా నిలుపునాతాయని, నేటితరం ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుంటూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# బిఆర్ఎస్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి: మదన్‌లాల్



వైరా, సెప్టెంబర్24,(ప్రబాతవార్త):

వైరా మండలం రెబ్బవరం గ్రామంలో మదన్‌లాల్ ఆదివారం పర్యటించారు. చర్చిలో జరుగుతున్న ప్రార్ధనా కార్యక్రమంలో వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి, మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ మదార్ సాంప్రదాయబద్దంగా స్వాగతం పలికి సన్మానించారు. ఆకుల రాజు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న మదన్‌లాల్ మేరీమాత విగ్రహాలకు పూలమాల వేసి పూజించారు. అనంతరం గ్రామం సర్పంచ్ సాదం రామారావు ఇంటి వదనద జరిగిన తేనేటి కార్యక్రమంలో బానోతు మదన్‌లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాదం రామారావు కుటుంబ సభ్యులతో మదన్‌లాల్‌కు స్వాగతం పలికారు. అనంతరం సాదం రామారావు ఇంట్లో మదన్‌లాల్ మాట్లాడుతూ ప్రతిఒక్క బిఆర్ఎస్ కార్యకర్త కలిసికట్టుగా ఉండి పార్టీ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు పోవాలని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, గ్రామ సరనపంచ్ సాదం రామారావు, ఆకుల రాజు, మెండెం కృష్ణంరాజు, కొత్తా వెంకటేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, వైరా సొసైటీ డైరెక్టర్ దొంతబోయిన వెంకటేశ్వర్లు, కిలారి శ్రీనివాసరావు, వనమా చిన్ని, మేదరమెట్ల రాము, దొంతబోయిన వెంకటనారాయణ, కోసూరు రామకృష్ణ, వేల్పుల నారాయణ, సింగవరపు నరేష్, రెబ్బవరం గ్రామశాఖ అధ్యక్షులు కామ సురేష్, సరిపూడి కోటేశ్వరరావు, యంబ్రాతి గోపాలరావు, ఏలూరు నర్సింహారావు, పలువురు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గోవిందాపురంలో ఇరువర్గాలు ఘర్షణ

## -పలువురికి గాయాలు-గ్రామంలో ఉద్రిక్తత వాతావరణ పరిస్దితి-రంగంలోకి దిగిన పోలీసులు





చింతకాని, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :

రామాలయం ప్రహారీ గోడ కట్టే విషయంలో తలెత్తిన వివాదంలో ఇరు వర్గాలు ఘర్షణకు పాల్పడి గాయాలు పాలైన సంఘటన బోనకల్ మండలం గోవిందాపురం ఎల్ గ్రామంలో ఆదివారం ఉదయం 8గంటల సమయంలో చోటు చేసుకుంది. స్దానికులు తెలిపిన వివరాలు మేరకు గోవిందాపురం గ్రామ పంచాయితీలో తీర్మానాలు లేకుండా సర్పంచ్ ఉమ్మినేని బాబు తనకు ఇష్టం వచ్చిన రీతిలో రామాలయంకి గొడ కట్టేందుకు గుంటలు తీయించారని గ్రామపంచాయితీ పాలకవర్గం సభ్యులతో పాటు గ్రామ ప్రజలు సీపీఎం పార్టీకి చెందిన వారు రామాలయం రైతు వేధిక మధ్యలో ఉన్న గుంటలను పూడ్చి వేయడం జరిగిందని వారు తెలిపారు. గుంటలు పూడ్చి వస్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన కోసూరి అశోక్ అనే వ్యక్తి మీరెవరు గుంటలు పూడ్చటానికి అంటూ సీపీఎం వారిని బెదిరిస్తూ వారిపై గొడవకు దిగడంతో ఇరుపార్టీలకు చెందిన వారు అక్కడకి చేరుకొని వాదోపవాదనలు జరిగాయని వారు అన్నారు. ఇంతలో సీపీఎం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ స్దాయిలో కర్రలు రాళ్ళతో దాడి చేసుకోవడం జరిగిందన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే గ్రామానికి చేరుకుని ఇరు వర్గాలకు చెందిన వారిని చెల్లచెదురు చేశారు. ఈ ఘటనలో గాయాలైన వారిని స్దానిక ఆస్పత్రికి తరలించారు.

***– శాంతి భద్రతలకు విఘ్నాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు... ఏసీపీ***

గ్రామంలో రాజకీయ ఘర్షణలకు పాల్పడి అల్లరలు సృష్టించి శాంతి భద్రతలకు విఘ్నాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని వైరా ఏసీపీ రెహమాన్ హెచ్చరించారు. గ్రామంలో ప్రశాంత వాతావరణంలో ఉండాలని, ఎవ్వరు పంతానికి పోయి రాజకీయం చెయొద్దన్నారు. ఆయన వెంట మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ జాటోత్ వసంతకుమార్, ఎస్సై సాయికుమార్ ఆధ్వర్యంలో ఈ ఘటనపై విచారణ చేపట్టారు.

# అన్నిదానాల్లో కెల్ల అన్నదానం గొప్పది



ఖమ్మంరూరల్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మహా గొప్పదానమని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, వి.ఎ.డెవలపర్సు అధినేత అంజనేయ ప్రసాద్ అన్నారు. ఆదివారం వరంగల్ క్రాస్‌రోడ్డు (శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ) సూర్యనగర్ (శ్రీ సూర్యనగర్ ఉత్సవ కమిటీ)లలో వినాయక మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తి శ్రద్ధలతో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడంతో పాటు అన్నదానం చేయడం శుభ పరిణామన్నారు. ఈ కార్యక్రమంలో ఎసిపి బస్వరెడ్డి, రియల్ ఎస్టేట్ వ్యాపారి జూలకంటి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు బానోతు రాంకోటి, ధరావత్ కృష్ణ, బ్రహ్మచారి, బాగం రంగారావు, బానోతు నర్సింహా, ఉప్పల్ రెడ్డి, గుడిగండ్ల సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ నాయకులు దండి రంగారావు, ఒరుగంటి శేషగిరి, వెంపటి సురేందర్, దండి రాజేశ్వరి, కమిటీ సభ్యులు వెంపటి రాము, జూసెట్టి రామకృష్ణ, ఆకుల నాగేశ్వరరావు, మెగిలిచర్ల అంజనేయులు, రాజా తదితరులు పాల్గొన్నారు.



# బుగ్గపాడు ఉప సర్పంచ్ మృతి





సత్తుపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:

సత్తుపల్లి మండలం, బుగ్గపాడు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్, ఆ గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొడ్డు శివ కుమార్ సోదరుడైన బొడ్డు శ్రీనివాసరావ అనారోగ్యంతో ౖ హాస్పిటల్ చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతి వార్త తెలుసుకున్న సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ ఆదివారం ఆయన స్వగృహానికి వెళ్లి మృతదేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన సోదరుడు బొడ్డు శివ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట గౌరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, కొత్తూరు కోటేశ్వరరావు, దాసరి ప్రధీప్‌రెడ్డి, మానస నాని, బీవి రామారావు, శ్రీనివాసరావు, మహేంద్ర తదితరులున్నారు.

## కంప్యూటర్ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

కామేపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:

పంచాయతీ రాజ్ శాఖలోని టెక్నికల్ విభాగంలో గత తొమ్మిదేళ్లుగా పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రతను ప్రభుత్వం కల్పించిఆదుకోవాలని, జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్‌ను అమలు చేయాలని కంప్యూటర్ ఆపరేటర్లు శీలపాక వీరభద్రం, నీరుడు నరేష్, షాహిని కోరారు. ఎంపిడివో కుడుముల విజయ భాస్కర్‌రెడ్డి, ఎంపివో జివిఎస్‌కు ఆదివారం విన్నవించారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు ఈ సమస్యను ప్రభుత్వం,జిల్లా అధికారుల దృష్టికి తీసుకవెడుతానన్నారు.

# నేరాలు-దారుణాలు

## గోవులను తరలిస్తున్న వ్యాన్ పట్టివేత



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:

అక్రమంగా గోవులను తరలిస్తున్న వ్యాన్‌ను స్థానిక పోలీస్ అధికారులు పట్టుకున్నారు. ఆదివారం స్థానిక సరిహద్దు చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఖమ్మం వైపు వెళ్తున్న అశోక్ లేల్యాండ్ వాహనంను తనిఖీ చేయగా అందులో 5 ఆవులు, 7 ఎద్దులను ఎటువంటి రక్షణ లేకుండా బంధించి తీసుకువెళ్తుండగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. పశువులను తరలిస్తున్న ద్రాక్షారామంకు చెందిన సదా వీరవెంకట మనికంఠను, హైదరాబాద్‌కు చెందిన ఎండి క్యైజర్‌లను ప్రశ్నించగా వారు తుని సంత నందు కొనుగోలు చేసి హైదరాబాద్‌లోని గో మాంస విక్రయ దారులకు ఎక్కువ ధరకు అమ్ముటకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి అట్టి గోవులను పాల్వంచ గోశాలకు తరలించినట్లు పోలీస్‌లు తెలిపారు.

## వినాయక ఆలయంలో ఎస్సై పూజలు



వైరా, సెప్టెంబర్24,(ప్రబాతవార్త:

గణపతి నవరాత్రుల్లో భాగంంగా ఆదివారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో ఉన్న వరసిద్ది వినాయక వినాయక ఆలయంలో వైరా ఎస్సై మేడా ప్రసాద్, మాధురి దంపతులు గణపతి విగ్రహం వదనద పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరసిద్ధి వినాయక ఆలయ అర్చకుడు సాంప్రదాయబద్దంగా వారికి స్వాగతం పలికి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మేడా ప్రసాద్, మాధురి దంపతులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రంగా వాసవి, రేచర్ల పద్మ, పుప్పాల అనంతరామయ్య, రంగా సత్యనారాయణ, మాచర్ల శంకర్, నంద్రు నాగరాజు, డేవిడ్, మడుపల్లి కృష్ణ, నల్గొండ నాని, పిల్లలమర్రి ప్రదీప్, మూల దుర్గాప్రసాద్, పసుపులేటి సురేష్, విలాసాగరం నరేష్, అనుమోలు సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

పెనుబల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

పురుగు మందు త్రాగి వ్యక్తి మృతిచెందిన సంఘటన పెనుబల్లి మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఎడ్ల బంజర గ్రామానికి చెందిన బన్నే పుల్లారావు (35) గత కొంత కాలంగా హెచ్ఐవి వ్యాధితో బాధపడుతున్నాడు. తన కుటుంబ సభ్యులకు నేను చచ్చిపోతా.. అంటూ చెబుతూ వస్తు ఉండేవాడు. ఈ క్రమంలో బాగా మద్యానికి బానిసై శనివారం రాత్రి తాను వ్యవసాయం చేస్తున్న మిరపతోటలోకి వెళ్ళి పురుగు మందు సేవించి, తన అన్నయ్య కుమారుడు రమేష్‌కు ఫోన్ చేసి నేను చనిపోతున్నాను అని చెప్పాడు. వెంటనే కుటుంబ సభ్యులు పెనుబల్లి గవర్నమెంట్ హాస్పటల్‌కు తరలించి వైద్యం చేయించి విలువైన వైద్యం కొరకు ఖమ్మం గవర్నమెంట్ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ మేరకు పుల్లారావు తల్లి పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయగా, ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# చెవులో పువ్వులతో అంగన్వాడీల విన్నూత నిరసన

చర్ల ప్రభాతవార్త:

ఐసీడీఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ 14 రోజులగా అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు చేస్తున్న నిరవధిక సమ్మెపై అబద్ధాలతోటి గారడి మాటలతోటి అంగన్వాడీ చెవులలో పువ్వులు పెట్టే పని చేస్తున్నారని, ప్రజల్లో తప్పుడు ప్రచారాన్ని వెదజల్లుతున్నారని సిఐటియు విమర్శించింది. రాష్ట్ర ప్రభుత్వ ఐసిడిఎస్ మంత్రి చేస్తున్న అబద్ధపు ప్రచారాలను నిరసిస్తూ తెలంగాన అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు చర్ల ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎం.విజయశీల, సిఐటియు మండల కన్వీనర్ పాయం రాధాకుమారి మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా జీతాలు పెంచామని మంత్రి అబద్ధాలు చెబుతున్నారని దేశంలో అనేక రాష్ట్రాల్లో తెలంగాణలో ఇచ్చే జీతం కంటే ఎక్కువ జీతం



ఎక్కువ సౌకర్యాలు హక్కులు అంగన్వాడీ సిబ్బందికి ఉన్నాయని ఈ విషయంలో బహిరంగ చర్చకు ఐసిడిఎస్ మంత్రి సిద్ధమైనా అని సవాల్ విసిరారు సుప్రీం కోర్టు తీర్పుని అమలు చేయమని పోరాడుతుంటే దాని గురించి ప్రస్తావించకుండా ప్రభుత్వం సమస్యలను పక్కదాని పట్టిస్తుందని విమర్శించారు. తామే మీ గొంతెమ్మ కోరికలు కోరటం లేదని న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. సమ్మె డిమాండ్లన్నీటిని పరిష్కారం చేయడం కోసం సమ్మెకు నాయకత్వం వహిస్తున్న సంఘాల తోటి ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ప్రభు త్వం అబద్ధాలతోటి ప్రజలను గందరకుల పరిచే చర్యల్ని ఖండించారు. ఎటువంటి బెదిరింపులు లెక్క చేసేది లేదని, సమ్మె పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు రాఘవని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు నాయకులు కృష్ణవేణి, స్వరూప, విజయలక్ష్మి, త్రివేణి, భారతి, అనురాధ, సత్యవతి, శోభారాని, కృష్ణవేని తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 3కు చట్టబద్ధత కల్పించాలి

**-ఈ నెల 28న బైక్ ర్యాలీ విజయవంతం చేయాలి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3కు చట్టబద్దత కల్పించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు డిమాండ్ చేశారు. ఏఎస్పీ ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని పలు గ్రామాలు పర్యటించి పెద్దఆర్లగూడెంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. ఈ నెల 28వ తేదీన దుమ్ముగూడెం మండలంలో తలపెట్టిన బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని భవిష్యత్తులో ఆదివాసీ హక్కులు రిజర్వేషన్‌లు కాపాడుకునేందుకు జీవో నెంబర్ 3ను చట్టబద్ధత కల్పించేదాక పోరాడాలని ఆయన ఆదివాసీలకు పిలుపునిచ్చారు.

## ఏజెన్సీ చట్టాల అమలకై క్షేత్రస్థాయిలో పనిచేయాలి

**-ఆదివాసీ సేన జిల్లా మహిళా అధ్యక్షురాలు వాగే రాజేశ్వరి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఏజెన్సీ ప్రాంతంలోని చట్టాల అమలకై ఆదివాసీ సేన క్షేత్రస్థాయిలో పనిచేయాలని, ఆదివాసీ సేన జిల్లా మహిళా అధ్యక్షురాలు వాగే రాజేశ్వరి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ములకపాడు గ్రామంలో ఆదివాసీ సేన సమావేశం జరిగింది. ఆదివాసీ సేన రాష్ట్ర సహాయ కార్యదర్శి అశ్వారావుపేట నియోజకవర్గ ఆదివాసీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా రవి ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఈ సమావేశంలో వాగే రాజేశ్వరి మాట్లాడుతూ .. భారత రాజ్యాంగ అధికారణ 244(1)ను అనుసరించి 5వ షెడ్యూల్డ్ ప్రాంతంలో ఆదివాసీలకు ప్రత్యేక అధికారాలు చట్టాలు, హక్కులు అమలులో ఉండి ఆదివాసీల సమస్యలు రోజురోజుకు పెరుతున్నాయే కానీ తగ్గడం లేదని చట్టాలను అధికారులు పటిష్టం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఆదివాసీలంతా సంఘటితమై చట్టాలు, హక్కులు గురించి క్షేత్రస్థాయిలో ఏజెన్సీలోని ప్రజలకు వివరించాలని ఆమె పిలుపునిచ్చారు.

-ఆదివాసీ సేన నూతన కమిటీ ఎన్నిక

దుమ్ముగూడెం మండలం ఆదివాసీ సేన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కాటిబోయిన శ్రీను, ఉపాధ్యక్షుడిగా పాయం వెంకటేష్, మహిళా సేన అధ్యక్షురాలు పొడియం వెంకటరమణలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కొర్సా నరేష్, రామకృష్ణ, శెట్టిపల్లి శ్రీను, పెనుబల్లి తిరుపతిరావు, కుంజా ప్రసాద్, కాక సురేష్, వినోద్, భరత్, తదితరులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాల కన్వీనర్‌గా లక్ష్మీనారాయణ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీన చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలను రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నందున ఈ వేడుకల కన్వీనర్‌గా మండలంలోని సందెళ్ల రామాపురం గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర రజక సంఘా జేఏసీ రాష్ట్ర యువజన అధ్యక్షుడు పోగుల లక్ష్మీనారాయణ ఎన్నుకుంది. ఈ సందర్భంగా పోగుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం రజకులకు 250 యూనిట్‌ల ఉచిత విద్యుత్ ఇవ్వడంతో పాటు, మోడరన్ ధోభిగాట్లు, రూ.1లక్ష రుణాలు ఇలా ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని అన్నారు. రవీంద్రభారతిలో జరిగే చాకలి ఐలమ్మ జయంతోత్స వాలకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా నుండి కన్వీనర్‌గా ఎన్నుకొని ఈ కార్యక్రమానికి ఆహ్వానించినందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, బుర్ర వెంకటేశం, అక్కరాజ శ్రీనివాసరావు, పంజాగారి ఆంజనేయులు, రజకులందరికి రుణపడి ఉంటానని అన్నారు.

## రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోనసీమ జిల్లా అమలాపురం వాస్తవ్యులైన లక్ష్మి రూ.2,00,011ల విరాళాన్ని దేవస్థానం అధికారులకు అందజేశారు.ఆదివారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన అధికారులకు అందజేశారు. అనంతరం దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## పేకాట స్థావరంపై దాడి

**-ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని పెద్దనల్లబెల్లి గ్రామశివారులో పేకాట స్థావరంపై దుమ్ముగూడెం ఎస్సై కేశవరావు తన సిబ్బందితో కలిసి ఆదివారం దాడి చేశారు. పోలీసులను చూసి జూదరులు పారిపోతుండగా వారిని వెంబడించి పట్టుకోగా వారి వద్ద నుండి రూ.5,350ల నగదు, నాలుగు మోటార్ సైకిళ్ళు, 106 పేక ముక్కలను స్వాధీన పరుచుకుని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించారు. దీనిపై దుమ్ముగూడెం ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చరణ్‌పై చర్ల పోలీసుల అక్రమ కేసును నిరసిస్తున్నాం

**-సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా**

**రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు**

చర్ల ప్రభాతవార్త:



గొత్తికోయల సమస్యలపై సోమవారం భద్రాచలంలో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ప్రదర్శన తలపెట్టి, వారిని పౌరులుగా గుర్తించాలని, వారికి పోడు హక్కులతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్‌లపై ప్రచురించిన కరపత్రాలను పంచుతూ, కార్యక్రమానికి తరలి రావాలని ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్న సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్‌ను చర్ల మండలం పోలీసులు అరెస్ట్ చేసి, కావాలని బాంబులు, ఏదో వస్తువులు పోలీస్‌లే తెచ్చిపెట్టి మావోయిస్ట్ అని అబద్ధపు కేసు నమోదు చేసి జైల్‌కు పంపించారని, పోలీస్‌లు ఈ అక్రమ కేసును, అరెస్టును సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా తెలంగాణ రాష్ట్ర కమిటీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐ(ఎంఎల్) కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకుడిని, డివిజన్ కార్యదర్శిని మావోయిస్ట్ అని కేసు మోపడం భద్రాద్రి పోలీస్‌ల అక్రమ వ్యవహారాలకు నిదర్శనం అని, డివిజన్ కార్యదర్శిని ఇలా చేస్తే, ఇక సామాన్యులపై మోపే కేసులు ఎంత బోగస్‌వో అర్థం అవుతుందని అన్నారు. చరణ్ ఇటీవల వరద బాధితుల సమస్యలపై, చర్ల మండలం సమస్యలపై, ఇసుక మాఫియాపై పోరాటాలు జరిపారని పోలీసులు ఆ కక్ష్యతోనే ఈ అక్రమ కేసు నమోదు చేశారు. దీనిని వెంటనే ఉపసంమరించుకోవాలని డిమాండ్ చేశారు.

## 26న చిట్యాల ఐలమ్మ జయంతి ఉత్సవాలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



ఈనెల 26న వీరనారా చాకలి ఐలమ్మ 128వ జయంతి ఉత్స వాలు బూర్గంపాడు మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో ఘనం గా నిర్వహించ నున్నట్లు తెలంగాణ రజక సంఘం జిల్లా అధ్యక్షులు చెంచలపు శ్రీనివాసరావు ఆదివారం ఐలమ్మ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై జయంతి ఉత్స వాలను జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రజక సంఘం మండల అధ్యక్షుడు ముదిగొండ వీరన్న, మరియు జిల్లా నాయకులు మండల నాయకులు కొండపల్లి రాంబాబు, చంచలపు సత్యబామ, చంచపలపు చంటి ముదిగొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాషా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉంటాడు : సాదినేని

ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్

నిరంతరం ప్రజలకోసం తన జీతాన్నే త్యాగం చేసిన అమరుడు ముక్తార్‌పాష విప్లవోద్యమ చరిత్రలో చిరస్థాయిగా ఉంటాడని సిపిఐ యంఎల్ న్యూడెమోక్రసి కేంద్రకమిటి సభ్యులు సాదినేని వెంకటేశ్వరరావు అన్నారు. ఈనెల 24నుండి 30వతేదీవరకు ఎన్‌డి కేంద్రకమిటి సభ్యులు ఐఎఫ్‌టియు జాతీయ ప్రదానకార్యదర్శి అమరుడు ముక్తార్ పాషా 3వ వర్ధతిని జరపాలని అ పార్టీ ఇచ్చిన పిలుపులో బాగంగా అదివారం బయ్యారం మండలంలోని అల్లిగూడెంలో జరిగిన సంస్మరణ సభలో ఎస్‌వి మాట్లాడుతూ పాష/ఈవితం కార్మిక కర్షక పోరాటాలతోమమేకమైందని అన్నారు. పీడిత తాడిత ప్రజల కోసం గోదావరిలోయ ప్రాంతంలోగొప్ప ప్రతిఘటనా పోరాటాలు సాగినవని 11లక్షల ఎకరాల పారెస్ట్ భూములను ప్రజలు ఈపోరాటాల ద్వారా సాదించుకున్నారని, భూమిభుక్తి విముక్తి ద్యేయంగా సాగిన ఈ ప్రతిఘటనా పోరాటంలో ఎందరో వీరులు రక్త తర్పణం చేశారని వారి అశయాల బాటలోనే పాష



పయనించాడని అన్నారు. విద్యార్ధి దశ నుండే విప్లవరాజకీయాల అచరణలో రాటు దేలాడని తునికాకు కూలీల, పెంకుకార్మికుల , హమాలీ కార్మికుల, సింగరేణి కార్మికుల హక్కులకోసం ఎన్నో పోరాటాలు ఎన్నోచిత్రహింసలు జైలు జీవితం అనుభవించిన చరిత్ర పాషదని అన్నారు. అదివాసీ , దళిత , వెనకబడిన వర్గాలకోసం నిరంతరం రాజీలేని పోరాటాలు చేశాడని, పాషా మరణం ఈ ప్రాంత విప్లవోద్యమానికి, ప్రజానికానికి తీరని లోటని పేర్కొన్నారు. దేశంలో రాష్ట్రంలో పాసిస్టు నియంతపాలన సాగుతందని వీటికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని కోరారు. ఐక్య ప్రతిఘటనా పోరాటాలద్వారానే ప్రజలు తాము సాదించుకున్న హక్కులను రక్షించుకో గలుగుతారని అన్నారు. పాష చూపిన బాటలో పురోగమించడం ద్వారానే దేశంలోని పీడిత ప్రజల విముక్తి సాద్యమవుతుందని, ప్రతిఘటన పోరాటాల నిర్మాణమే పాషకు అర్పించే నిజమైన నివాళ్లులు అన్నారు. సభకు ముందు పాష స్మారక స్థూపంవద్ద మండల సబ్‌డివిజన్ కమిటి కార్యదర్శి మోకాళ్ల మురళీకృష్ణ జెండాను అవిష్కరించారు .అనంతరం మేకపోతుల నాగేశ్వరరావు అద్యక్షతన జరిగిన ఈ సభలో ఎన్‌డి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అవునూరి మదు, ఎన్‌డి జిల్లాకార్యదర్శి గౌనిఐలయ్య, నాయకులు సనపపొమ్మయ్య, మాదంశెట్టి నాగేశ్వరరావు, బానోత్ నర్సింహా, లింగన్న ,పాయం సమ్మన్న, గంగారపు బిక్షం, తొగరు కొమరయ్య, ఏపూరి వీరభద్రం, బోనగిరి మదు, అరెం కోటమ్మ, కుక్కమూడి జనార్ధన్, వంగూరి వెంకన్న, సర్పంచ్ చింత భద్రమ్మతదితరలుపాల్గొన్నారు.

## దగాపడ్డ ఉద్యకారుల సమావేశం



మహబూబాబాద్ ( నెహ్రూసెంటర్) సెప్టెంబరు 24 ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన ఉద్యమ కారులకు తెలంగాణ వచ్చినతర్వాత పట్టించుకోక పోవడంతో దగాపడ్డ ఉద్యకారులు తమకు న్యాయం చెయ్యాలని కోరుతూ అదివారం జిల్లాకేంద్రంలోని అర్‌అండ్‌బి గెస్ట్ హౌజ్‌లో సమావేశం నిర్వహించారు. తాము త్యాగాలు చేస్తే రాజకీయ నాయకులు బోగాలు అనుభవిస్తూ ఉద్యమకారులను విస్మరించారని తమకు ఏలాంటి న్యాయం చెయ్యలేదని అరోపించారు. ఈసమావేశంలోనేఉద్యమకారుల వేదిక కమిటిని ఎన్నుకుంది జిల్లా అద్యక్షులుగా బొర్రాజులింగన్న, జిల్లాప్రదాన కార్యదర్శిగా కైరంకొండ రాము, యండి మమ్మద్‌ఖాన్, ఉపాద్యక్షులుగా భూక్యాశోభన్‌బాబు, చిత్తారి సోమన్నలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఉద్యమకారులు ధరంసోత్ నారాయణసింగ్, భూక్యరామునాయక్, బాదావత్ సురేష్, భూక్యరమేష్, గందసిరి దేవేందర్, వేణు, యాకయ్య, హన్మంతు, బొందకొల్లపౌల్‌రాజ్, వెంకన్న, సూక్య, రాంమూర్తి, జెర్రిపోతుల వెంటయ్య, వేములక్రిష్ణ, అక్బర్, మహేష్, వెంకన్న, రమేష్, రాములు తదితరులు ఉన్నారు.

## హైమగార్డెన్‌లో మహా అన్నదానం



మహబూబాబాద్, సెప్టెంబర్24, ప్రభాతవార్త

మున్సిపాలిటి పరిధిలోని హైమాగార్డెన్‌లో నెలకొల్పిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా జడ్జి చంద్రశేఖరప్రసాద్ మాట్లాడుతూ.. అన్నదానం మహాదానం అన్నారు. అన్నదానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి సత్యనారాయణరావు, కురవి జెడ్పిటిసి బండి వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపిపి రావుల నవీన్‌రెడ్డి, హైమాగార్డెన్ ప్రసిడెంట్ వంకాయలపాటి లెనిన్‌బాబు, జైప్రకాష్, విశ్వనాథ్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అశోక్, శ్రీధర్, హైమాగార్డెన్ సభ్యులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

మరిపెడ, సెప్టెంబర్24, ప్రభాతవార్త

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. ఆదివారం ఆర్‌ఎస్ ప్లాజా సిద్ధివినాయక నవరాత్రి ఉత్సవాల ఆర్గనైజర్ రేసు సునితసత్తిరెడ్డిల ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. గణనాధునికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. ఆకలితోఉన్న వారికి కడుపునిండా అన్నం పెడితే జీవితంలో వారు మరిచిపోరన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుగులోతు సింధూరకుమారి, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, ఏ1 కాంట్రాక్టర్ అచ్యుతరావు, వి.నాగేశ్వరరావు, గణేష్, ఉత్సవ కమిటీ సభ్యులు కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్, విష్ణువర్ధన్, వెంకన్న, సురేష్, కరుణాకర్, రాంబాబు, యాదగిరి, సత్యనారాయణ, రవికుమార్, నిరంజన్‌రెడ్డి, యాదయ్య, భద్రాచారి, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల డిమాండ్‌లను పరిష్కరించాలి



మరిపెడ, సెప్టెంబర్24, ప్రభాతవార్త

గత 14రోజులుగా అంగన్వాడీలు సమ్మె చేస్తున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి వారి న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని తొర్రూరు సివిల్‌కోర్ట బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు బి.లాలునాయక్ అన్నారు. ఆదివారం అంగన్వాడీల సమ్మెకు సంఘీబావం తెలిపారు. అంగన్వాడీ లపై పని ఒత్తిడి పెంచుతూ వారికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా ప్రభుత్వం శ్రమదోపిడి చేస్తుందన్నారు. వారికి ఆర్థిక సాయంగా రూ.2వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాములమ్మ, స్వరూప, మంగమ్మ, నీలమ్మ, లక్ష్మి, జ్యోతి, కవిత, ఉమ, రమ, స్వర్ణ, కళమ్మ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## గోవింద్రాల బంజరలో స్వచ్ఛత పై అవగాహన



కామేపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం గోవింద్రాల బంజరలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత అంశాలపై అవగాహన, ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో కే.విజయభాస్కర్ రెడ్డి, ఎంపీఓ గొడుగు వెంకట సత్యనారాయణ, సర్పంచ్ బానోతు రవి, పంచాయితీ కార్యదర్శి విజయ, సెర్ప్ సీసీ నలగాటి వీరయ్యలుస్వచ్ఛత పాటించడం వలన ఆరోగ్యానికి ప్రయోజనకరం అన్నారు. వ్యాధులు దరిచేరవని అన్నారు. ఈ కార్యక్రమంలో వివోఏ, వివోఓబి సంఘ సభ్యులు పాల్గొన్నారు. తొలుత తడి, పొడిచెత్త వేరుచేయు విధానంపై కూడా అవగాహన కల్పించారు.

## కంటి వ్యాధులకు దూరంగా ఉండండి



కామేపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:

జాగ్రత్తలను ప్రతి ఒక్కరు పాటించి కంటి వ్యాధులకు దూరంగా ఉండాలని కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన ఆప్తాల్మిక్ ఆఫీసర్ దూడం మహేంద్ర కోరారు. స్థానిక వైద్యశాలలో మిషన్ భగీరథ కార్మికులకు, గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఆ ర్యోపరమైన సలహాలు, సూచనలు కూడా చేశారు. ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తరచూ కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. దృష్టిలోపాన్ని నివారించి అందరికీ వెలుగులను అందించటమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రభుత్వ ఆశయము, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్టు తెలిపారు. డాక్టర్లు నెల్లూరి చందన, జి.శిరీష సారధ్యంలో వైద్య సిబ్బంది భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సుధారాణి, హెచ్ ఈఓ బి.దూప్‌సింగ్, డిపిఎమ్ఓ బి.కృష్ణ, హెల్త్ అసిస్టెంట్ గోవిందా తిరుమల య్య, ల్యాబ్ టెక్నీషియన్ కల్లూరి ఉమామహేశ్వరరావు, ఫార్మసిస్ట్ కొత్తపల్లి కృష్ణారావు, స్టాఫ్ నర్స్ పుష్పలత, ప్రముఖ సామాజికవేత్త చిలుముల రమేష్, కాంట్రాక్టర్ రామల్ల రామ్మూర్తి, మిషన్ భగీరథ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గోకినేపల్లి నాగరాజు, ఉపాధ్యక్షులు బత్తుల మల్లయ్య, కోశాధికారి చల్లా లక్ష్మయ్య, కార్మికులు బొరిగొర్ల వెంకటేశ్వర్లు, దేవేండ్ల కొండ, తమ్మిశెట్టి సంపత్ కుమార్, ఎర్రబోయిన కృష్ణయ్య, వాంకుడోత్ శ్రీకాంత్ కనికరపు వినయ్, కనికరపు సంపత్, పాల్గొన్నారు.

## కుల నిర్మూలనకు ఉద్యమిద్దాం



మహబూబాబాద్, సెప్టెంబర్24, ప్రభాతవార్త

భారతదేశంలో కుల వ్యవస్థ నిర్మూలనకై ప్రతి ఒక్కరు ఉద్యమించాలని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న పిలుపునిచ్చారు. ఆదివారం జ్యోతిరావుపూలే స్థాపించిన సత్యసోదక్ 150వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సనాతన సాంప్రదాయం పేరుతో సతీసహగమనం లాంటి వాటికి వ్యతిరేకంగా పోరాడిన దీరుడని కొనియాడారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక దళిత గిరిజనులపై దాడులు పెరిగిపోయాయన్నారు. వీటికి వ్యతిరేకంగా పూలే స్ఫూర్తితో సిందుత్వ దాడులకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి హెచ్.లింగన్న, ఎస్.కె బాబు, సామ పాపయ్య, లక్ష్మయ్య, యాకయ్య, కృష్ణ, భీమ, వేణు, ఉపేందర్, కళ్యాణి, శారధ తదితరులు పాల్గొన్నారు.

## కృషియూత్ ఆధ్వర్యంలో రక్తదానం



మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్24, ప్రభాతవార్త

పట్టణంలోని వేల్పుల సత్యంనగర్ కాలనీలో డబ్బా అశ్విత తలసేమియా వ్యాదితో బాధపడుతుండడంతో కృషి యూత్ సభ్యులు ఆదివారం రాక్తదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే సతీమణి సీతామహాలక్ష్మి మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న యూత్ సభ్యుల స్ఫూర్తిని కొనియాడారు. గత ఐదు సంవత్సరాలుగా అశ్విత కోసం రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ ఫరీద్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చిట్యాల జనార్ధన్, యాళ్ల మురళీధర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.




## భూకబ్జాలకు పాల్పడే వారిపై

### చర్యలు తీసుకోవాలి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వి.రంగాకిరణ్

కొత్తగూడెం మున్సిపాలిటీ, సెప్టెంబర్ 24, (ప్రభాత వార్త



కొత్తగూడెం మున్సిపాలిటి పరిధిలో పాత కొత్తగూడెంలో ఆక్రమంగా ఆక్రమించుకున్న స్థలాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవి.రంగా కిరణ్ ఆదివారం పరిశీలించారు. క్షేత్రస్థాయిలో సందర్శించి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలోని పాత కొత్తగూడెంలో దాదాపు రెండు నుంచి నాలుగు కోట్ల విలువ చేసే రెండువేల గజాల ప్రభుత్వ స్థలాన్ని స్థానిక మున్సిపాలిటీలోని కొందరు కీలక వ్యక్తులు ఆక్రమించుకున్నారని అన్నారు. పేదల ఇంటి స్థలా లగురించి గతంలో చదును చేసిన 30 ఎకరాల స్థలానికి చుట్టూ ప్రహారిని నిర్మించారు. ఎవరూ గుర్తు పట్టకుండా ప్రస్తుతం ఉన్న ప్రహరీ మాదిరిగానే మరో ప్రవహారీ గోడ నిర్మాణాన్ని చేపట్టారు. ఈ విషయంపై స్థానికులు ఎమ్మార్వోకి ఫిర్యాదు ఇవ్వడంతో హుటాహుటిన వచ్చి ప్రహారి నిర్మాణాన్ని తొలగించారు. ఈ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని, అలాగే కబ్జాకు ఎవరైతే పాల్పడ్డారో వారిపై పిడియాక్టు, ల్యాండ్ గ్యాంబ్లింగ్ కేసులు నమోదు చేయాలని డిమండ్ చేశారు. 2వేల గజాల స్థలం ఆక్రమణకు గురైతే మున్సిపాలిటీ అధికారులు ఏమి పట్టనట్టుగా వ్యవహరిస్తుండడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండలాధ్యక్షులు రాయుడు నాగేశ్వరరావు, ఎస్సీ మెర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చింతల చెరువు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## చరణ్‌పై అక్రమ అరెస్టుకు ఖండన

ములకలపల్లి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :

గొత్తికోయల సమస్యలపై భద్రాచలంలో సోమవారం ప్రజాపందా ప్రదర్శనకు కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్న ప్రజాపంథా భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్‌ను చర్ల పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి కేసు పెట్టడం పట్ల ఆ సంఘం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నూపా భాస్కర్ ఆదివారం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్ల పోలీసులు కొండా చరణ్‌ను అరెస్టు చేసి కావాలనే బాంబులు, ఏదో వస్తువులు పోలీసులే తెచ్చిపెట్టి మావోయిస్టు అని అబద్ధపు కేసునమోదు చేసి జైలుకు పంపారని మండిపడ్డారు. ఈ అక్రమ కేసు, అరెస్టును ప్రజాపంథా తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కొండా చరణ్ ఇటీవల వరదబాధితుల సమస్యలు, చర్ల మండల సమస్యలు, ఇసుక మాఫియాలపై పోరాటాలు జరిపారని, పోలీసులు ఆ కక్షపూరిత ధోరణితో ఇలా అరెస్టు చేసి కేసునమోదు చేశారని, వెంటనే అక్రమ కేసును ఉపసంహారించుకుని ఆయన్ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి కిషోర్, పోతుగంటి లక్ష్మణ్, డివిజన్ నాయకులు కొర్సా రామకృష్ణ, కల్లూరు పద్మ, ఎంపీటీసీలు నూపా సరోజిని, మడకం విజయ తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలి

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :



మాదిగల మాదిగ ఉపకులాలు ఉసురుపోసుకుంటున్న బీజేపీ ప్రభుత్వాన్ని బొందపెట్టేవరకు నిద్రపోమని మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు బీఎన్.రమేష్‌కుమార్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆదివారం డివిజన్‌కేంద్రంలో నియోజకవర్గ ఇన్‌చార్జి గాదెపాక నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి గణేష్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నప్పటికీ మాదిగల చిరకాల వాంఛ అయినటువంటి ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టకుండా బీజేపీ ప్రభుత్వం మాదిగ దాని ఉపకులాలను మోసం చేస్తూనే ఉందని విమర్శించారు. జూలై 8న వరంగల్ వచ్చిన ప్రధాని మోడీ వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ బిల్లుపెడతానని చెప్పి ఈనెల 18నుంచి 22వరకుజరిగిన పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లుపెట్టకపోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా దక్షిణాది రాష్ట్రాలలో ఉన్నటువంటి మాదిగ దాని ఉపకులాలు బీజేపీ పార్టీ చేస్తున్న మోసాలను పసిగట్టి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గోల శోభన్‌బాబు, ఇన్‌చార్జి తాటికాయల చిరంజీవి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క వెంకటస్వామి, రాష్ట్ర మీడియా కన్వీనర్‌జేరిపోతుల విల్సన్, మినుముల సురేష్, బొంకూరి చందర్, టి.సంపత్, ఆర్.రాజు, గద్దల కుమార్, సులుగురి అనిల్, నాగరాజు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనంలో డీజేలకు అనుమతి లేదు

### -సీఐ రాఘవేందర్

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :



గణపతి నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని సీఐ అల్లె రాఘవేందర్ తెలిపారు. ఆదివారం సీఐ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా మండలంలోని గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణపతుల నిమజ్జనం కొరకు స్థానిక పుట్టలమ్మ చెరువులో విగ్రహాలను వేసే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. డీజేలకు అనుమతులు లేవని, ఒకవేళ డీజేలను ఉపయోగిస్తే కేసులు ననమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. గణపతి ప్రతిమను నిమజ్జనానికి తీసుకవచ్చి ఈత వచ్చిన వారే చెరువులోకి దిగాలని సూచించారు. నిమజ్జనం స్థలం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా గజ ఈతగాళ్లతోపాటు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సీఐ తెలిపారు. సమావేశంలో ఎస్ఐ నాగరాజు,కానిస్టేబుల్ రవిప్రసాద్ పాల్గొన్నారు.

## ఆదర్శ యూత్ కమిటీ సభ్యులకు మైక్‌సెట్ బహుకరణ

దేవరుప్పుల, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :

మండలకేంద్రానికి చెందిన ఆదర్శ యూత్ కమిటీ సభ్యులు గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేష్ మండపం వద్ద మైక్ సెట్ బహుకరించాలని బీఆర్ఎస్ మండల ముఖ్యనాయకులు ఏల సోమసుందర్‌ను కోరగా సానుకూలంగా స్పందించిన ఆయన మంత్రి దయాకర్‌రావు ఆదేశానుసారం హైదరాబాద్ నుంచి మైక్‌సెట్ సౌండ్‌బాక్స్‌లు తెప్పించి ఆదివారం ఆదర్శ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు బహుకరించారు. ఈసందర్భంగా యూత్ కమిటీ సభ్యులు ఏల సోమసుందన్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు తీగల దయాకర్‌గౌడ్, యూత్ కమిటీ సభ్యులు నాతి శ్రీను, అంబాల యాకన్న, నడిదే రాజు, పలుసం వెంకటేశ్, కారుపోతుల వెంకటేశ్, ఆకుల సంతోష్, నాతిరాజు, బేతి ప్రశాంత్, నీరటి క్రాంతి, పందెనబోయిన మధు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలు, అభివృద్ధే బీఆర్ఎస్ పార్టీ బలం

కొడకండ్ల, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :



మండలంలోని గిర్నితండా, మైదంచెరువుతండా, రామేశ్వరం, రామవరం, హక్యతండా, జీబీతండా గ్రామపంచాయతీలలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు సిందె రామోజీ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి, మండల ఎన్నికల ఇన్‌చార్జి భానుకిరణ్ మాట్లాడుతూ మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందని, అందుకు ప్రతీ ఒక కార్యకరత సైనికుడివలే కృషి చేసి పార్టీని గెలిపించాలన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పార్టీని గెలిపిస్తాయని, కార్యకర్తలకు ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో ఎంపీపీ ధరావత్ జ్యోతి, రాష్ట్ర ఈజీఎస్ డైరెక్టర్ అందె యాకన్న, మార్కెట్ చైర్మన్ పేరం రాము, మండల రైతు బంధు అధ్యక్షులు దికొండ వెంకటేశ్వర్‌రావు, మాజీ జీసీసీ చైర్మన్ గాంధీనాయక్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పసునూరి మధుసూదన్, సోమరాములు, సత్యనారాయణ, ప్రేమ్‌కుమార్, రమేష్, అమరేందర్‌రెడ్డి, ఆసిఫ్; మంగ్యానాయక్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

దేవరుప్పుల, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :



మండలంలోని ధర్మాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు పులిగిల్ల యాకయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో హైదరాబాద్‌లోని వారి నివాసంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈసందర్భవంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్‌పార్టీలో చేరిన వారిలో నూకల యాదయ్య, కన్నబోయిన రవి, షీలారాజు, మోత్కుపల్లి రామచంద్రు, మోత్కుపల్లి రాములు, ఎడెల్లి ఐలయ్య ఉన్నారు.

# పేదల భూమి కబ్జా

## 2వేల గజాల క్రీడా ప్రాంగణం కబ్జా

## బిఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



కొత్తగూడెంటౌన్, సెప్టెంబర్ 24, (ప్రభాతవార్త)

పాత కొత్తగూడెంలో పేదలకు ఇచ్చేందుకు ప్రతిపాదించిన స్థలంలో రాత్రికి రాత్రి అధికార పార్టీ మున్సిపల్ పాలక పక్షంలోని కీలక వ్యక్తి కబ్జాకి పాల్పడ్డాడని బిఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి పాత కొత్తగూడెంలోని పేదల కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీలో, మున్సిపాలిటీలో కీలక పదవిలో ఉన్న వ్యక్తి క్రీడా ప్రాంగణం కోసం కేటాయించిన 2వేల గజాల స్థలాన్ని ఆక్రమించారని ఆరోపించారు. ఈ విషయాన్ని గుర్తించిన రెవెన్యూ అధికారులు హుటాహుటిన ఇక్కడకు చేరుకుని కబ్జా చేసిన స్థలాన్ని రాత్రికి రాత్రే వెలిసిన కాంపౌండ్‌ను తొలగించారని తెలిపారు. తూతూ మంత్రంగా కూల్చివేతలు చేస్తే సరిపోదని, సదరు వ్యక్తులపై పోలీసు కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. క్రీడాస్థలం పేరుతో ప్రభుత్వ స్థలాన్ని సొంతంగా ఆక్రమించుకోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. మరికొద్ది నెలల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కొత్తగూడెంలోని తహసీల్దార్లను వివిధ ప్రాంతాలకు బదిలీ చేశారని, వీరిస్థానంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దారులకు కొత్తగూడెం నైసర్గి స్వరూపం తెలియదని, దీన్ని ఆసరాగా చేసుకుని కొందరు అధికార పార్టీ నాయకులు స్థలాలను తమవిగా చెప్పుకుంటున్నారని అన్నారు. కొందరు రెవెన్యూ, మున్సిపల్ అధికారులు అధికార పార్టీ నాయకులకు స్థలాలు ఇచ్చేందుకు ఉత్సాహం చూపుతున్నారని ఆరోపించారు. ఈ విషయంపై కలెక్టర్ దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జునరావు, జిల్లా సహాయకార్యదర్శి చెనిగారపు నిరంజన్ కుమార్, అసెంబ్లీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగులు రవికుమార్, అల్లకొండ, శరత్, విన్నూ, తదితరులు పాల్గొన్నారు.




## నవభారత్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 108 కలశాభిషేకం

పాల్వంచ, సెప్టెంబర్ 24, (ప్రభాతవార్త)



నవభారత్‌లోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం నుంచి మంగళవారం వరకు స్వామి వారి చిరునక్షత్ర మహోత్సవాలు నిర్వహిస్తున్నట్టు ఆలయ ప్రధాన అర్చకులు ఎన్.శేషాచార్యులు తెలిపారు. విశేష ఆరాధన, అంకురార్పణ, కలశాధివాసం, కలశ అభిషేకం, విశేష తీర్థ ప్రసాద నివేదన తీర్థ గోష్టి, ఉంజల్ సేవ, లక్ష తులసి అర్చన,, మంగళవారం సాయంత్రం శ్రీశ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారికి కల్యాణ మహోత్సవాలు ఉంటాయని తెలిపారు.

## 100 మందికి బియ్యం పంపిణీ

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 24, (ప్రభాతవార్త)



ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనగర్ సీనియర్ ఎంపిటిసి కొల్లు పద్మ దంపతులు ఆధ్వర్యంలో నవరాత్రులు వరసిద్ధి వినాయకుడి పూజలు ఆకట్టుకున్నాయి. ఆదివారం 100 వితంతువులకు మందికి ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యం బస్తాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొల్లు పద్మ ఎంపిటిసి ఎప్పుడూ ఏదోఒక సాయం చేయాలనే ఆలోచనతో ఉంటారని అన్నారు. కరోనా సమయంలో కూడా పారిశుద్య కార్మికులకు వలస కూలీలకు అడిగిన వారికి లేదనకుండా భోజనం ప్యాకెట్లు పంపిణీ చేసిన ఘనత ఆమెదని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు, ఎంపిటీసీలు స్వాతి, మూర్తి, బాబురావు, కుమారి, లావణ్య, పద్మ, రేణుక, నీరజ, జ్యోతి, శైలజ, నాగమణి, వసంత, హంపి, సోనాక్షి, విజయలక్ష్మి, పద్మ, మాధురి, శిరీష, శశి, పుష్ప, మణి, రాంబాయి, మల్లమ్మ, పద్మ, సురేష్, దుర్గేష్, అనిల్, శ్రీను, మహేష్, రఘు, మధు, చందు, నరేష్, రాంబాబు, గౌస్, చంద్రమోహన్, శేషు, యూసఫ్, యాకూబ్, కోటి తదితరులు పాల్గొన్నారు.

## మంచివైపు నడవండి

### జెఐహెచ్ జిల్లా అధ్యక్షులు ఫారుక్ యజ్దాని

చంద్రుగొండ, సెప్టెంబర్ 24, (ప్రభాతవార్త)



కులమతాలకు అతీతంగా అందరూ నైతిక విలువలతో మంచివైపు దృష్టి సారిస్తే శాంతియుతమైన సమాజం ఆవిష్కృతం అవుతుందని, జమాతే ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షులు ఫారుక్ యజ్దాని అనానన్నరు. చంద్రుగొండలోని భాస్కర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జెఐహెచ్ మండల శాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా మాట్లాడుతూ పరస్పరం ప్రేమ, అప్యాయత పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఆపదలో ఉన్న వారికి సాయం చేయడమే మానవీయమన్నారు. ఈ సమావేశంలో రాబోయే నాలుగేళ్ల కాలంలో జెఐహెచ్ చేపట్టబోయే ప్రణాళికను రూపొందించారు. ఈ యూనిట్ అధ్యక్షులు ఎండి.షబీర్ హుస్సేన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జెఐహెచ్ జిల్లా ఉపాధ్యక్షులు మహ్మద్ షరీఫ్, మండల నాయకులు మౌలాలి, యూసుఫ్ పఠాన్, ఎండి.ఖాజా హుస్సేన్, నాగుల్ మీరా, రబ్బాని, ఆల్తాఫ్, సయ్యద్ హుస్సేన్, ఎండి. అష్రఫ్‌హుస్సేన్ పాల్గొన్నారు.

## కెజిబివి సిబ్బందిని రెగ్యులర్ చేయాలి

### టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరిలాల్ నాయక్

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 24, (ప్రభాతవార్త)




కెజిబివి బోధన, బోధనేతర సిబ్బందిని రెగ్యులర్ చేసి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆదివారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసననుద్దేశించి టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరిలాల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వ్యవస్థను చేస్తామని చెప్పి ఇపుడు అదే వ్యవస్థను కొనసాగిస్తున్నారని అన్నారు. కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి కెజిబివి బోధన సిబ్బదిని రెగ్యులర్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస మూల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయునులకు రాత్రి విధుల నుంచి తొలగించి వారి స్థానంలో మ్యాట్రిన్లను నియమించాలని, మహిళా వార్డెన్, వాచ్‌ఉమెన్ పోస్టులు మంజూరు చేసి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసిన చోట కెజిబివి ఎస్‌ఓలకు అదనపు భారానికి అదనపు అలవెన్సులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం మెమోరాండంను జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ దుర్గా ప్రసాద్‌కు అందజేశారు. టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు, కార్యదర్శులు బి.రమేష్, బి.బాలు, హెచ్ఎం. ప్రతినిధి కె.వెంకటేశ్వర్లు, ఆడిట్ కమిటీ కన్వీనర్ రామ్మూర్తి, మండల బాధ్యులు ఎం.రమణ, డి.సుధాకర్, కెజిబివి ఉపాధ్యాయులు పార్వతి, సీత, లక్ష్మి పాల్గొన్నారు.

## చిన్నారుల నోట బిఆర్ఎస్ మాట

### హరిప్రియనాయక్‌ను చూసి కేరింతలు కొట్టిన బడిపిల్లలు

ఇల్లందు రూరల్, సెప్టెంబర్ 23, (ప్రభాత వార్త)



చిన్నారుల నోట జై బిఆర్ఎస్ మాటతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. పలు పంచాయతీల్లో నూతనంగా సిసిరోడ్లు, పంచాయతీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలకు ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ హాజరయ్యారు. కాగా ధర్మాపురంలో ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కనపడగానే పాఠశాల విద్యార్థులు కేరింతలు కొడుతూ నృత్యాలు చేశారు. అది గమనించిన ఎమ్మెల్యే హరిప్రియ వారి వద్దకు వెళ్లి పలకరించారు. వారితో కలిసి అభివృద్ధి పనులకు సిద్ధంగా ఉంచిన కంకరపై కలిసి సాదాసీదా మనిషిగా కూర్చున్నారు. ఏ స్కూల్లో చదువుతున్నారు. భోజనం ఎలా ఉంది అనే విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేకు చిన్నారులు ఆనందంతో సమాధానం చెప్పారు. జై బిఆర్ఎస్.. జై హరిప్రియ నాయక్ అంటూ నినాదాలు చేశారు. చిన్నారుల గుండెల్లో సైతం ఎమ్మెల్యే హరిప్రియ చెరగని ముద్ర వేసుకున్నారని అనడానికి ఇదొక ఉదాహరణ.

## గడపగడపకు బహుజన్ సమాజ్ పార్టీ

చంద్రుగొండ, సెప్టెంబర్ 24, (ప్రభాత వార్త)



అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామంలో గడపగడపకు బహుజన్ సమాజ్ పార్టీ పోస్ట్ కరపత్రాలను ఆదివారం పంపిణీ చేశారు. అశ్వారావుపేట బిఎస్‌పి అభ్యర్థి మడకం ప్రసాద్‌దొరకు ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు ఇనుముల పిచ్చయ్య యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి కుక్కముడి చంటి, చాపల మడుగు నవీన్, గణేష్, బాబు, జనగాం, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి సకాలంలో హాజరు కావాలి

కొత్తగూడెం, సెప్టెంబర్ 24, (ప్రభాతవార్త)

కలెక్టర్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరు కావాలని అదనపు కలెక్టర్ రాంబాబు తెలిపారు. ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదును చేయాలని ఆయన చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభం అవుతుందని అదనపు కలెక్టర్ రాంబాబు తెలిపారు.

## రైతువేదిక స్థలం ఆక్రమణ అంటూ తప్పుడు ప్రచారం

### బిజెపి పట్టణాధ్యక్షులు లక్ష్మణ్ అగర్వాల్

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 24, (ప్రభాతవార్త)

తాను ఎలాంటి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించలేదని, తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని బిజెపి పట్టణాధ్యక్షులు లక్ష్మణ్ అగర్వాల్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనలో వివరణ ఇచ్చారు. ఒక జర్నలిస్టు దగ్గర ఆ స్థలాన్ని కొనుగోలు చేశానని, అతని కుమార్తె వివాహం సందర్భంగా స్థలం అమ్ముతుండగా తాను కొనుగోలు చేసినట్టు తెలిపారు. అతని సతీమణికి వారసత్వంగా లభించిన స్థలాన్ని మాత్రమే తాను కొనుగోలు చేసినట్టు తెలిపారు. అది ప్రభుత్వ స్థలమని, తర్వాత ఆను కొనుగోలు చేసిన స్థలంలో రైతు వేదిక నిర్మాణం కూడా చేశారని, దీనిపై తాను కోర్టును ఆశ్రయించినట్టు తెలిపారు. ఇది కోర్టు పరిధిలో ఉందని తెలిపారు.

# పోరు తెలంగాణకు ఆ గొంతుకే ఆయుధం

**పీడిత, తాడిత, అణగారిన వర్గాలకు గద్దర్ ఆట, పాట ఒక భరోసా**

**స్మారక స్ఫూర్తి సదస్సులో వక్తలు**

**గద్దర్, జహీర్ ఆలీఖాన్ సాంస్కృతిక నివాళ్లర్పించిన కవులు, కళాకారులు**





కొత్తగూడెం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

బతికున్నంత కాలం తన పాట, ఆటను ఆయుధంగా మలిచి సమాజంలోని పీడిత, తాడిత, అణగారిన వర్గాలకు అందించి పోరాడే తత్వాన్ని నేర్పిన గద్దర్ ప్రజల మనుసులో చిర స్థాయిలో నిలిచిపోయాడని, ప్రజాస్వామ్య విలువల ప్రతిష్టాపన లక్ష్యంగా తన తుదిశ్వాస వరకు పోరాడిన జహీర్ అలీఖాన్ అమరుడని వీరి మరణం తెలంగాణలోని ప్రతి మానవ హృదయాన్ని తీవ్రంగా కలిచి వేసిందని వక్తలు అన్నారు.

గద్దర్ అమరత్వం, జహీర్ లౌకికత్వంపై నరపజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన స్మారక స్ఫూర్తి సదస్సులో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ప్రొఫెసర్ కోదండరామ్, సిపిఎం రాష్ట్ర నాయకులు రాములు, కాంగ్రెస్ నాయకులు సాదినేని వెంకటేశ్వరావు, అవునూరు మధు, సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని అయిలయ్య, రచయిత జయరాజ్, సీనియర్ జర్నలిస్టు తెలంగాణ విఠల్, గద్దర్ కుమార్తె డాక్టర్ వెన్నెలు హాజరై ప్రసంగించారు. పేదల పక్షాన ప్రశ్నించే గొంతుక గద్దర్ ముందుకు నడిచారని, నాటి నైజాం పోరాటం నుంచి తెలంగాణ పోరాటం వరకు దొరగడీల పాలన పోవాలని, ప్రజల మాటలనే పాటలుగా అల్లి ప్రజలను చైతన్యం చేశారని, ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ తాను ఉన్నా అంటూ ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారని అన్నారు. జన చైతన్యం కోసం తాను నమ్మిన సిద్ధాంతం కోసం చివరి శ్వాస వరకు పోరాటం చేసిన ప్రజాయుద్ధ నౌక గద్దర్ అని అన్నారు. గొంగడి, గజ్జలు, ఎర్ర తువ్వాలు, చేతికర్రతో కనిపించే గద్దర్ సాంస్కృతిక విప్లవానికి ఐకాన్‌గా నిలిచాడని అన్నారు. ఏ మతమైనా ప్రజాస్వామ్య రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించకూడదని, రాజ్యాంగ స్ఫూర్తితో లౌకిక విధానాన్ని కొనసాగించాలని కోరుకున్న సియాసిత్ ఉర్దూ పత్రిక మేనేజింగ్ ఎడిటర్, విద్యావేత్త జహీర్ ఆలీఖాన్ మరణం బాధాకరమన్నారు. గద్దర్ అంతిమయాత్రలో పాల్గొంటూ ప్రాణాలొదలడం వారి మధ్య ఉన్న బంధాన్ని స్పష్టం చేస్తోందన్నారు. మతాన్ని, రాజకీయాలకు అంట గంటి లబ్ధి పొందే హిందూ, ముస్లిం, మతోన్మాదాన్ని వ్యతిరేకించిన లౌకిక, ప్రజాస్వామ్యవాది జహీర్ ఆలీ ఖాన్ అని అన్నారు యస్‌పాల్, బల్లేపల్లి మోహన్, మిట్టపల్లి సురేందర్ బృందాలు సాంస్కృతిక నివాళ్లర్పించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా, నిర్వాహక కమిటీ కన్వీనర్ జె.బి.శౌరి, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో కార్మిక సంఘాల నాయకులు గొల్లపల్లి దయానంద్, ఎన్ రాష్ట్ర నపపాయకులు ముద్ద భిక్షం, ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు కూసపాటి శ్రీనివాస్, బందెల నర్సయ్య, డాక్టర్ రమేష్ బాబు, మరపాక రమేష్, ఎస్సీ, ఎస్టీ నాయకులు కాల్వ దేవదాస్, టివిపిఎస్ నాయకులు జి.సతీష్, జర్నలిస్టు సంఘాల నాయకులు కల్లోజి శ్రీనివాస్, ఇమంది ఉదయ్ కుమార్, సుగుణారావు, సలిగంటి శ్రీనివాస్, కె.రత్నకుమారి, మైనార్టీ మహిళా నాయకురాలు పర్వీన్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.



## నేత్రానందపర్వంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



# పినపాక ఏజెన్సీలో అభివృద్ధి శూన్యం



**-అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం**

**- మణుగూరు మున్సిపాలిటీలో గ్యారంటీ పథకాల ప్రచారం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్24 ః

పినపాక ఏజెన్సీలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ చేసిన అభివృద్ధి శూన్యమని, పేదోడి కల నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మున్సిపాలిటీలో కమలాపురం, చిన్న రాయిగూడెం, రాయిగూడెం కాలనీ తదితర ప్రాంతాల్లో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. ఇందులో భాగంగా తొలుత ఆయా గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి హైదరాబాద్, వరంగల్, చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, 6 గ్యారంటీ కార్డు పథకాలను ఆయన ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజలకు చేయబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాశ్రేయస్సే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యమని, అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమన్నారు. ప్రతిపల్లెలో కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలపై ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో 6గ్యారంటీ పథకాల కరపత్రాన్ని కాంగ్రెస్ గ్యారంటీ కార్డును ఆవిష్కరించి ప్రజలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైస్ ఎంపీపీ కేవీరావు, పుచ్చకాయల శంకర్, వెంకట్రావుగౌడ్, తరుణ్‌రెడ్డి, సామా శ్రీనివాసరెడ్డి, జీవరత్నం, కురం రవి, మాదాడి రాజేష్, పాతూరి వెంకన్న, మధు, బల్లెం సురేష్, జగన్, కుంజా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు లేనిదే మానవ మనుగడ లేదు

**దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా కార్యాలయం ప్రారంభంలో కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా**

కొత్తగూడెం మున్సిపాలిటీ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

మహిళలు ఆదిపరాశక్తులని, మహిళలు లేనిదే మానవుడికి మనుగడ లేదని కొత్తగూడెం ఎమ్మె ల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డులో దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా కార్యాల యాన్ని ప్రారంభించి జ్యోతి ప్రజల్వన చేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, కౌన్సిలర్లు రు క్మందర్ బండారి, అంబుల వేణు, కోలాపురి ధర్మ రాజు, బిఆర్‌ఎస్ నాయకులు ఎం.రజాక్, మధు సూదన్‌రావు, జానీ, రజిని కాంత్, కాళీ, నాగేం దర్, గడ్డం వెంకటేశ్వర్లు, నరసింహారావు, మల్లె ల ఉషారాణి, మునిలా, కర్రి అపర్ణ, దిశ కమిటీ నిర్వాహకురాలు వాసర్ల నాగమణి, రాష్ట్ర కార్య దర్శి సీతాకుమారి, జిల్లా అధ్యక్షులు అన్నపూర్ణ, దిశ జిల్లా కమిటీ సభ్యులు స్థానిక బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విఘ్నాలను తొలగించే దేవుడు విఘ్నేశ్వేరుడు

**-డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ**

భద్రాచలం ప్రభాతవార్త:



ఏ పూజ తలపెట్టిన మొట్టమొదటిగా పూజించేది విఘ్నేశ్వరునని తొలి పూజలు అందుకునే వినాయకుడు విఘ్నాలను తొలగించే దేవుడు అని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ అన్నారు. ఆదివారం ఐటీడీఏ కార్యాలయంలోని ఉద్యోగులు నివాసం ఉంటున్న సముదాయంలో విజయ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం భక్తమండలి సమక్షంలో నిర్వహించారు. అందరూ భక్తి భావంతో కలిసి మెలిసి ఉండే విధంగా కుల మతాలకు తావు లేకుండా ఉండడం కోసమే ఈ పండుగలు జరుపుకుంటామని, ఈ కార్యక్రమానికి సహాయ సహకరాలు అందించచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆమె అన్నారు. ముఖ్యంగా ఐటీడీఏ కార్యాలయంలో పని చేస్తున్న అధికారులు సిబ్బంది అందరూ ఐకమత్యంతో ఉండడం వలన ఇటువంటి కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయని, మహిళ ఉద్యోగులను మాత్రం తప్పనిసరిగా అభినందించాల్సి ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిఎంజిసిసి విజయ్‌కుమార్, ఎస్ఓ సురేష్ బాబు, జేడీఎం హరికృష్ణ, ఈఈ ట్రైబల్ పర్యవేక్షకులు రామ్‌కుమార్, ప్రమీల భాయ్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామ్య సేవలో ప్రముఖులు

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆదివారం తెలంగాణ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి ఈ.వీ.వేణుగోపాల్, హై కోర్టు జనరల్ అడ్వకేట్ బీ.ఎస్.ప్రసాద్, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ మెంబర్ ఎస్.రామిరెడ్డిలు దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన సిబ్బంది దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా దేవస్థానంలోని అంతరాలయం చుట్టూ ప్రదరక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భద్రాచల శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్ధప్రసాద వితరణ గావించారు.

# ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

**-నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
ప్రజలంతా సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ ఆకాంక్షించారు. ఆదివారం గణపతి ఉత్సవాలను పురస్కరించుకుని పలు డివిజన్‌లో గణపతి పూజలు నిర్వహించి, అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. 29వ డివిజన్‌లో విద్యాసాగర్ ఆధ్వర్యంలో మహమ్మద్ జావిద్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలోని పలు డివిజన్ అధ్యక్షులు ఇచ్చార్జిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రావులపాటి పద్మజా శ్రీనివాస్, రావులపాటి నిఖిల్, అనిల్, నాగరాజు, శంకర్ నాయక్, ఎస్టీ సెల్ టౌన్ అధ్యక్షులు సాధు, శంకర్, శ్రీశైలం యాదవవ్, విద్యాసాగర్ ఏలూరి రవికుమార్, మహమ్మద్ వసీం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.








## నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
మున్సిపల్ కమిషనర్ వినాయకుడి నిమజ్జనం నిమిత్తం మున్నేరు దగ్గర జరుగుతున్నటువంటి నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. నిమజ్జనం రోజు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, వాహనాలు సులభంగా వచ్చి పోయాలా ఏర్పాట్లు చేయాలని, లైటింగ్ ఏర్పాట్లు ఫిషర్మన్స్ మున్సిపల్ సిబ్బందిని సరిపడంత మందిని అక్కడ ఉంచాలని ఏర్పాట్లలో ఎలాంటి అలసత్వం ఉండకూడదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ కృష్ణలాల్, డీఈ శ్రీనివాస్, ఏఈ శ్యామ్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## ఇటికాల భాస్కర్ ఆధ్వర్యంలో అన్నదానం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
గట్టయ్య సెంటర్‌లో శ్రీ ద్వారక గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం జరిగింది. మండపంలో పర్యావరణం హితం అయిన 6 అడుగుల మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు ఇటికాల భాస్కర్‌ను నిర్వాహకులు అభినందించారు. అన్నదాన కార్యక్రమానికి అతిథిగా వచ్చిన సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, కిరణ్, పగడాల నాగరాజు, బత్తుల మురళి, స్వరూప రాణిలను నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వసంత రావు, రామకృష్ణ హరినాథ్ పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
ఖమ్మం నగరంలోని 22వ డివిజన్ సెయింట్ మరీస్ స్కూల్ దగ్గర శ్రీ లక్ష్మి సాయి గణేష్ ఉత్సవ కమిటీ గణేష్ మండపం వద్ద నిర్వహించిన అన్నప్రసాద వితరణకి ముఖ్యఅతిధులుగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వద్దెబోయిన నరసింహ రావు ప్రారంభించారు. అదేవిధంగా 25వ డివిజన్‌లోని శ్రీ వెంకట సాయి గణేష్ ఉత్సవ కమిటీ, శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ డివిజన్‌లోని వివిధ మండపాల వద్ద దాతల సహాకారంతో నిర్వహించినటువంటి అన్నప్రసాద వితరణకి ముఖ్యఅతిధిగా ఆహ్వానించినందుకు కమిటీ సభ్యులను అభినందించారు. అదేవిధంగా ఎస్సీ కాలనీ శ్రీ శివ సాయి గణేష్ ఉత్సవ కమిటీ వారు నిర్వహించిన కుంకుమ పూజ, అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకర్ స్వామి, భరణి, రాహుల్, సాకేత్, ఆరుణ్, సల్మాన్, ఎం.వెంకట్, బీ.సాయి, బీ.లక్ష్మణ్, మధు, గోపికృష్ణ, గురుమూర్తి, క్రాంతి, నవీన్, వై.వెంకటేశ్వర్లు, బండారు శ్రీను, సీహెచ్.శ్రీనివాస్, బాబు తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన డివిజన్ కార్పొరేటర్ మక్బూల్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
23వ డివిజన్ పరిధిలో గల విద్యానగర్ కాలనీ నందు రామిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వినాయక మండపం వద్ద వారు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ షేక్ మక్బూల్ ముఖ్యఅతిధిగా పాల్గొని భక్తులకు వడ్డించారు. వారి వెంట డివిజన్ అధ్యక్షులు షేక్ ఇలియాజ్ పాషా, కార్యదర్శి జీవీవీఎల్ నర్సింహారావు, డివిజన్ నాయకులు తిరుమలశెట్టి జయప్రకాష్, మురళి, వినాయక మండపం కమిటీ సభ్యులు, మహిళ కమిటీ వారు పాల్గొన్నారు.



## అన్నదానం ప్రారంభించిన 41వ డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఖమ్మం నగరం 41వ డివిజన్ చెరువు బజార్ మమత హాస్పిటల్ రోడ్డు నందు శ్రీశ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన గణేష్ మండపంలోని గణేష్ స్వామిని డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ దర్శించి, పూజలు నిర్వహించారు. అనంతరం రాచకొండ వెంకమ్మ సహకారంతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రేగళ్ళ కొండల్, మిట్టపల్లి శంకర్, గణేష్, డివిజన్ అధ్యక్షులు చిన్ని, నాని, చిక్కుల కిరణ్, అప్పారావు, వేలాద్రి తదితరులు పాల్గొన్నారు.



## అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది

**ఆర్ జె సి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ**



ఖమ్మం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :
స్థానిక జూబ్లీ పుర ప్రాంతంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద ఆదివారం నిర్వహించిన అన్న దానం కార్యక్రమాన్ని బి.ఆర్.ఎస్.పార్టీ సీనియర్ నాయకులు, ఆర్ జే సి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని అన్నారు. కమిటీ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. సామాజిక కార్యక్రమాలతో పాటు ఆద్యాత్మిక కార్యక్రమాలు కూడా చేపడుతున్న కమిటీ సభ్యులను ఆయన ఆ సందర్భంగా అభినందించారు. భవిష్యత్‌లో కూడా చేపడుతున్న కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని ఆయన ఆకాంక్షిచారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, స్తంభాద్రిఉత్సవ సమితి బాధ్యులు వినోద్ లాహోటి, కీసర జయపాల్ రెడ్డి, అల్లిక అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మేయర్ నీరజ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 26వ డివిజన్ రిక్కా బజార్ నందు శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ యూత్ 30వ వార్షికత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నగర మేయర్ పునుకొల్లు నీరజ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఆమె వెంట వెలిగేటి చంద్రమోహన్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






## నిరుద్యోగులతో చెలగాటమాడుతున్న రాష్ట్రప్రభుత్వం

అశ్వాపురం, సెప్టెంబర్24, ప్రభాతవార్త.



రాష్ట్రప్రభుత్వం నిరుద్యోగులతో చెలగాటమాడుతుందని, గడిచిన దశాబ్దికాలంలో యువతకు ఉద్యోగకల్పనలో పూర్తిగా విఫలమైందని టీజేఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ ఏర్పడ్డాక 2లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తామని చెప్పిన కేసీఆర్ ఆచరణలో విఫలమై, ఈ ఏడాది ఎన్నికలలో గెలిచేందుకు మార్చి నెలలో 80వేల ఉద్యోగాల భర్తీకి పూనుకుంటే పరీక్ష పేపర్ల వరుస లీకులతో యువత భవిష్యత్తు ఆగమ్య గోచరంగా తయారైందని అన్నారు. నిరుద్యోగుల విలువైన సమయాన్ని వృధాచేసిన రాష్ట్రప్రభుత్వం నిరుద్యోగ భృతి నెలకు ఐదువేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఎంపీటీసీ పూజలు



అశ్వాపురం, సెప్టెంబర్24, ప్రభాతవార్త.

ప్రజలు సుభిక్షంగా వుండాలని కోరుతూ మొండికుంటలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయంవద్ద నవరాత్రులు జరుపుకుంటూ కొలువుదీరిన శ్రీ విఘ్నేశ్వరుడి మండపంలో ఆదివారం మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్ దంపతులు ప్రత్యేక పూజలు జరిపించారు. గ్రామప్రజలు పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో వెలుగొందాలని పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

## డాక్టర్ ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్‌పై అనుచితవ్యాఖ్యలు హేయమైన చర్య

**-పినపాక బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జీ ఆలెం కోటి**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్24 :

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్‌పై పరుషపదజాలంతో అనుచితవ్యాఖ్యలు చేసిన ఎన్ఆర్ఐ బోడరాజుపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పినపాక నియోజకవర్గ బీఎస్పీ ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం మణుగూరు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. అనంతరన పినపాక బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జీ ఆలెం కోటి మాట్లాడుతూ అన్ని రంగాల్లోబహుజనులను అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్ తన ఆరున్నర సంవత్సరాల ఉద్యోగాన్ని తృణ ప్రాయంగా విడిచిపెట్టి రాజకీయాల్లోకి వస్తే కనీస జ్ఞానం లేకుండా దుర్భాషలాడడం హేయమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో పాకా వెంకటేశ్వర్లు, బూర్గుల కరుణాకర్, సలీమ్‌బాబా, పీక మల్లిఖార్జున్‌రావు, కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవిఘ్నేశ్వరుని ప్రత్యేక పూజలు

**- మణుగూరులో గణేష్ మండపాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్24 :

మణుగూరు మున్సిపాలిటీలోని గాంధీబొమ్మసెంటర్, గణేష్ బజార్, మంగలగట్టు గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు ఆదివారం వినాయక నవరాత్రుల్లో భాగంగా మండపాల్లో శ్రీవిఘ్నేశ్వరున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శ్రీవిఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. మండలంలో పలు మండపాల్లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉత్సవ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పురుగుమందు సేవించి గృహిణి మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని సిరిగుండం గ్రామానికి చెందిన ఊకే సునీత (28) అనే గృహిణి పురుగు మందు సేవించి చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందింది. మృతురాలు సునీతకు తొమ్మిది సంవత్సరాల క్రితం సిరిగుండం గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తితో వివాహం అయ్యింది. వీరికి ముగ్గురు సంతానం, తరుచూ మృతురాలు సునీత భర్తతో గొడవ పడి చనిపోతానని బెదిరిస్తూ గతంలో రెండు సార్లు పురుగుమందు తాగి ప్రాణాపాయం నుండి బయటపడింది. ఈ క్రమంలో ఈ నెల 21వ తేదీన మృతురాలు సునీత మళ్ళీ భర్తతో గొడవ పడి పురుగుమందు త్రాగి అపస్మారక స్థితిలో ఉండగా కుటుంబసభ్యులు భద్రాచలం ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయిస్తుండగా ఆదివారం తెల్లవారుజామున మృతిచెందింది. కేవలం భర్తతో గొడవ పడి పురుగు మందు తాగి మృతిచెందినట్లు కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మావోయిస్టులకు సహకరిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు

**-సిఐ రాజగోపాల్**

చర్ల ప్రభాతవార్త:

నిషేదిత మావోయిస్టు పార్టీకి సహకరిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని సిఐ రాజగోపాల్ అన్నారు. సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శిగా పనిచేస్తున్న కొండా చరణ్ గత కొంతకాలంగా మావోయిస్టు పార్టీకి కొరియర్‌గా వ్యవహరిస్తున్నాడని పోలీసులకు తెలియడంతో అతనిపై నిఘా పెట్టడం జరిగిందన్నారు. రోజు వారి కార్యక్రమాలలో భాగంగా ఆదివారం చర్ల మండలంలోని చింతగుప్ప గ్రామంలోని ప్రధాన రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తుండగా అటు వస్తున్న కొండా చరణ్‌ను విచారించగా పొంతనలేని సమాదానం చెప్పడంతో అదుపులోకి తీసుకొని విచారించగా ఆయన వద్ద వారోత్స వాలకు సంబంధించిన పోస్టర్లు, బ్యానర్లతో పాటు పేలుడు సామాగ్రి లభ్యమైయ్యాయని తెలిపారు. దీంతో కొండా చరణ్‌పై కేసు నమోదు చేసి కోర్టులో హజరు పరచనున్నట్లు సిఐ తెలిపారు. మావోయిస్టు పార్టీ మరి కొంత మంది సహకరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అటువంటి వారు తమ పద్దతి మార్చుకోకపోతే వారిపైన చర్యలు తప్పవన్నారు.

## చరణ్‌ను జైలుకు పంపడం దుర్మార్గం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్ సోమవారం పోడు పట్టాలు గుత్తి కోయల సమస్యలపై భద్రాచలంలో ప్రదర్శనని ఐటిడిఏ ఎదుట జరగనున్న కార్యక్రమానికి ప్రచార నిమిత్తం చర్ల మండలంలోని బూరుగుపాడు వలస ఆదివాసీ గ్రామానికి వెళ్ళగా పోలీసులు అరెస్టు చేసి మావోయిస్టుగా ముద్ర వేసి అక్రమంగా ఖమ్మం జైలుకు పంపించడం దుర్మార్గమని, ఇట్టి చర్యలను సిపిఎంఎల్ ప్రజాపంథా తీవ్రంగా ఖండిస్తున్నామని, అలాగే ప్రజలు ప్రజాస్వామికవాదులు కూడా ఖండించాలని జిల్లా కార్యదర్శి కెచ్చల రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. చరణ్ చర్ల మండలంలో అనేక ప్రజా సమస్యలపై పోరాడటం పోలీసులకు ఇష్టం లేదని, ముఖ్యంగా ఇండ్ల సమస్యలపై పోరాడటం మరి ఇష్టం లేదని, ఇది దుర్మార్గమైన విషయమని, అందుకే ఎదో ఒక రకంగా కక్ష తీసుకోవాలని మావోయిస్టు ముద్ర వేసి అరెస్టు చేసి ఖమ్మం జైలుకు పంపడం దుర్మార్గమైన చర్య అని, అక్రమ కేసును వెంటనే ఉపసరించుకోవాలని కోరారు. కనుక ప్రజలు ప్రజాస్వామికవాదులు ఇలాంటి చర్యలను ఖండించాలని కోరారు. వెంటనే కేసు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## కామ్రేడ్ ముక్తార్ పాషా, పైలా చంద్రమ్మల అమరత్వం మహోన్నతం

**-పీవోడబ్లూ జిల్లా నాయకురాలు ఆదిలక్ష్మి**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::




మండలంలోని కృష్ణసాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని నూతనంగా నిర్మించిన కామ్రేడ్ చింత లక్ష్మీనగర్‌లో అమరులు విప్లవోద్యమ నాయకులు కామ్రేడ్ ముక్తార్‌పాషా, పైలా చంద్రమ్మల వర్ధంతి సభను మణుగూరు సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. సభ అధ్యక్షురాలు పెద్దగొని ఆదిలక్ష్మి మాట్లాడతూ .. కామ్రేడ్ ముక్తార్‌పాషా, నీలో చంద్రమ్మలు చిన్ననాటి నుండి విప్లవ సిద్ధాంతాలకు ఆకర్షితుడై విప్లవ విప్లవోద్యమంలో తన ప్రాణం ఉన్నంత వరకు పోరాడిన అమరుడు అని అన్నారు. కామ్రేడ్ పైలా చంద్రక్క తొలితరం మహిళ విప్లవ వీరనారి శ్రీకాకుల ఉద్యమ ధృవతార, ఈ కామ్రేడ్స్ మారుమూల గ్రామంలో పుట్టి విప్లవ రాజకీయాలకు అంకితమయ్యారని అన్నారు. ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ చిన్నతనం నుండి పేద ప్రజల కోసం తమ జీవితాన్ని మొత్తం త్యాగం చేసి అమరులు అయ్యారని, కామ్రేడ్ ముక్తార్ పాషా, కామ్రేడ్ పైలా చంద్రక్కల ఆశయాలను ముందుకు తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు. ఈ సభలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు నాగేశ్వరరావు, ఎల్.రవి, ఎస్.రవి, ఎస్.భూలక్ష్మి, ధనలక్ష్మి, సుజాత, రాధా, సంధ్యా, వెంకన్న, కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరసిద్ది వినాయకుల పూజ కార్యక్రమం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



నాగినేని ప్రోలు గ్రామంలో పలు మండపాలు వద్ద అన్నదాన కార్యక్రమం వినాయక నవరాత్రి మహోత్స వాల సందర్భంగా ఏడవ రోజు మండల వ్యాప్తంగా వినాయకుని మండపాలలో ఘనంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గొమ్మూరి కాలనీ నందు యాదవ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరసిద్ధి వినాయకుల మండపం వద్ద గరిక పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం మహా అన్నదానం ఘనంగా నిర్వహించారు. రజక సెంటర్ నందు మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహ నిర్వాహకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## చల్లగా చూడు గణపయ్య: మదన్‌లాల్



వైరా, సెప్టెంబర్24, ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 8,12, 14 వార్డుల్లో ఆదివారం వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ పర్యటించారు. ఈ సందర్భంగా 12వ వార్డు వాసవి కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వదనద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ జరిగిన కుంకుమ పూజా కార్యక్రమంలో మదన్‌లాల్ పాల్గొన్నారు. అనంతరం వాసవి కళ్యాణ మండపం వద్ద ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. 14వ వార్డులో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద మదన్‌లాల్ ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైరా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, వర్తక సంఘం అధ్యక్షులు 12వ వార్డు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, 14వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ దారెల్లి కోటయ్య, కొత్తా వెంకటేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, వైరా సొసైటీ డైరెక్టర్ దొంతెబోయిన వెంకటేశ్వర్లు, రెబ్బవరం సర్పంచ్ సాదం రామారావు, వనమా చిన్ని, మరికంటి శివ, ఏదునూరి శ్రీనివాసరావు, ఆదూరి ప్రేమ్‌కుమార్, వజినేపల్లి చక్రవర్తి, కిలారి శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపైనే భోజనం చేస్తూ నిరసన తెలిపిన మధ్యాహ్న భోజన కార్మికులు




సత్తుపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:

సత్తుపల్లి నియోజకవర్గ ప రిధిలో గత ఐదు రోజుల నుండి సత్తుపల్లిలో నిరవధిక సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు ఐదవ రోజు ఆదివారం వినూత్న రీతిలో రోడ్లపైనే బైఠాయించి భోజనం చేస్తూ నిరసన తెలిపారు. మధాహ్న భోజన కార్మికుల సమ్మె శిబిరానికి ఏఐటియుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, మధ్యాహ్న భోజన వర్కర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సీహెచ్. సీతా మహాలక్ష్మి, ఏఐటియూసీ జిల్లా నాయకులు నిమ్మటూరి రామకృష్ణ, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సుధాకర్, ధార భీమయ్య, కాగితపు వెంకటేశ్వరరావు, నర్సింహారావులు సంఘీభావం తెలిపారు. గత 22 సంవత్సరాలుగ మధ్యాహ్నభోజన కార్మికులు ఏ ఫలితం ఆశించకుండా లక్షలాది మంది పిల్లలకు తల్లులై వంట వండి వడ్డిస్తున్నారని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారి సేవలను గుర్తించి నెలకు రూ 26 వేలు వేతనాలు ఇవ్వాలని, వారికి రావాల్సినటువంటి పెండింగ్ కోడిగుడ్ల బిల్లులను మంజూరు చేసి వారి ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపిఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు రామరావు, క ర్నాటి బసవయ్య, మధ్యాహ్న భోజన వర్కర్ల యూనియన్ నాయకురాళ్లు కె. వెంకమ్మ, లక్ష్మి, పి. గీత, సునీత, శ్యామల, జయమ్మ, రత్న కుమారి, రమణ, నాగమణి, కనకదుర్గ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

కామేపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:

తాళ్ళగూడెం గ్రామంలోని కొత్త కాలనీలో వినాయకుడికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి బొంగాని ఆంజనేయులు కుమారుడు అన్నదాత బొంగాని రవి దంపతుల ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సర్పంచ్ లకావత్ సునీత, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, ఉప సర్పంచ్ పుచ్చకాయల సత్యనారాయణలు ప్రారంభించారు. ఆధ్యాత్మికత అభివృద్ధికి తొలిమెట్టు అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు తెల్లబోయిన రాము, తుపాకుల రమేష్, వేముల కొండయ్య, పుచ్చకాయల శ్రీను, బొంగాని వెంకట నర్సయ్య, తెల్లబోయిన సురేష్, రంపాలు, నల్లమోతు రవి, బొల్లు జనార్దన్, కంపసాటి అనంతరాములు, వేముల కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌శాఖకు రూ.50వేల చెక్కును అందించిన ఎమ్మెల్యే హరిప్రియ



ఇల్లందు, అర్బన్, సెప్టెంబం24, ప్రభాతవార్త:

గణేస నవరాత్రతి ఉత్సవాల్లో భాగంగ పట్టణంలో వివిధ మండా పాల్లో నిర్వహకులు వినియోగిస్తున్న విద్యుత్ కు సంబంధించిన బిల్లును ఎమ్మెల్యే హరిప్రియ తన ఫౌండేష్ నుంచి చెల్లించారు. ఈ మేరకు అందుకు సంబంధించిన రూ.50వేల రూపా యల చెక్కును విద్యుత్ శాఖ అధికారులకు అందించారు. ఈ సందర్భంగ ఎమ్మెల్యే మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాల నిర్వహకులు చెల్లించాల్సి విద్యుత్ చార్జీలన తామే చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఏలాంటి ప్రమాదాలు జరగకుండా నిర్వహకులు ఉత్సవాలను ముగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహర్ తివారీ పాల్గొన్నరు.

## కేఏ పాల్ పర్యటనను విజయవంత చేయండి




ఇల్లందు, అర్బన్, సెప్టెంబం24, ప్రభాతవార్త:

ఈ నెల 27 ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేఏ పాల్ పర్యటించనున్నట్లు అయన పర్యటనను విజయవంత చేయాలనిఅపార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ పగడాల వెంకటేశ్వరరావు. బోయితండ సర్పంచ్ జగదీష్‌లు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం నిర్వహించినవిలేకర్ల సమావేశంలో అయన పాల్గొని మట్లాడుతూ, రాబోవు ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీ అధికారంలోకి రానుందన్నారు. సర్వేలన్ని ప్రజాశాంతి పార్టీకిఅనుకులంగా ఉన్నాయన్నారు. తాము అధికారంలోకి రాగానే బీసీ వ్యక్తిని సీఎం, డ్యూటి సీఎంగ ఎస్సీని నియమిస్తామన్నారు. 60శాతం బీసీ అభ్యర్థులకుటికెట్లు ఇవ్వనున్నట్లు తెలిఏపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది నియోజకవర్గాలకు అభ్యర్థులు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. ఇల్లందు సీటు కోసం సైతంపోటీ తీవ్రంగా ఉందన్నారు. ఏదిఏమైన రాబోవు ప్రభుత్వం ప్రజాశాంతిపార్టీదే అన్నారు. ఈ సమావేశంలో చంద్రశేకర్ తదితరులు పాల్గొన్నారు

## అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్24, ప్రభాతవార్త



అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని డిఎస్పి తీర్థాల సత్యనారాయణ అన్నారు. ఆదివారం హౌసింగ్‌బోర్డు కాలనీలో నవరాత్రి ఉత్సవాల్లో రామ సహాయం వెంకట్‌రెడ్డి, ఉమ దంపతులు సమకూర్చగా డిఎస్పి ప్రారంభించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. గుగులోతు బాలునాయక్ మంగమ్మ, బానోత్ వీర్యనాయక్, సుష్మ దంపతులచే పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతుల శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రంగారెడ్డి, బాలునాయక్, వెంకన్న, లింగన్న, మల్లారెడ్డి, రాయపాటి వెంకట్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, నర్సిరెడ్డి, మోహన్‌రెడ్డి, జయపాల్‌రెడ్డి, అనిల్, అశోక్‌రెడ్డి, సత్యనారాయణ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త



## గణపయ్యకు మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు ప్రత్యేక పూజలు



ఇల్లందు, అర్బన్ సెప్టెంబర్24, ప్రభాతవార్త:

పట్టణంలోని 24వార్డుల్లోని నెలకొల్పిన గణేష్ మహరాజులను శనివారం మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటీ వెంకటేశ్వరరావు, వారిపాలక బృందంలోనిపలువురు, కౌన్పిలర్లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగ



గణేషుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యాక్రమాలనుఅయన ప్రారంభించారు. ఈ కార్యాక్రమంలో వార్డు కౌన్సిలర్లు కటకం పద్మావతి, ఎలమందల వీణా, వార రవి, ఆజామ్, బిఆర్ఎస్ పార్టీ నాయకలునయిం, మెరుగు కార్తీక్, సుధకార్, సతీష్, శ్రావన్‌శ్రీకాంత్, మహేష్, తాజ్, తదితులు పాల్గొన్నారు.

## పని ప్రాంతంలో రక్షణ సూత్రాలు పాటించాలి



ఇల్లందు, అర్బన్, సెప్టెంబం24, ప్రభాతవార్త:

జేకే5 ఓసీ కార్మికులకు, సూపర్‌వైజర్లలకు అధికారులకు పని ప్రాంతంలో పాటించాల్సిన రక్షణ సూత్రలపై ప్రాజెక్టు అఫీసర్ బొల్లెం వెంకటేశ్వర్లుశనివారం అవగాహన కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ అయన మాట్లాడుతూ, లైట్‌మోటార్ వెకిల్‌డ్రైవర్లు, ఈపీ ఆపరేటర్లు క్యారీలో వారికి కేటాయించిన స్థలంలో మాత్రమే వాహనాలు నిలిపి ఉంచాలన్నారు. వాహనం నడిపే సమయంలో వారికి విదించిన వేగంతో మాత్రమే వాహనాన్నినడిపించాలన్నారు. పని సమయంలో ఖచ్చితంగ టోపీ, బుట్లు, రేడియం జాకేట్ ధరించాలన్నారు. రక్షణ సూత్రాలు పాటిస్తు ప్రమాద రహిత గనిగాగుర్తింపు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారలు పూర్ణచందర్‌రావు, రవి, శివప్రసాద్, నరసింహరావు, సూదాకర్, యునియర్ నాయకులు రంగనాథ్, కొటయ్య, సంజీవ్‌చారీ, సేవ్యా తదితరలు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలి

మరిపెడ, సెప్టెంబర్24, ప్రభాతవార్త

మండలంలోని తానంచెర్ల శివారు పాలేరు వాగుపై వెంటనే బ్రిడ్జిని నిర్మించాలని బిఎస్‌పి జిల్లా ఇంచార్జ్ యల్.విజయ్‌కాంత్ అన్నారు. ఆదివారం జిల్లా నాయకులతో కలసి బ్రిడ్జిని సందర్శించారు. తానంచర్ల నుండి వాల్యతండాకు పోయే రోడ్డు మార్గంలో పాలేరువాగుపై ఉన్న పురాతన బ్రిడ్జి శిథిలమై కూలిపోవడం వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగి అటువైపుగా ఉన్న వివిధ గ్రామపంచాయతీ ప్రజలు మండలకేంద్రమైన మరిపెడ బంగ్లాకు రావాలంటే తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టి స్థానిక సమస్య పట్ల చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు.

## అన్నదానాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మెచ్చా



*దమ్మపేట ఏజెన్సీ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:*
వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా నాయుడుపేట, దురదపాడు గ్రామాలలో జరుగుతున్నటుంటి గణేష్ ఉత్సవాలు సందర్భంగా అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆయా గ్రామాలలోని గణేష్ మండపాలలో కొలువు దీరినటువంటి గణేషుడుని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని దేవున్ని ప్రార్థించారు. అనంతరం ఆయా గ్రామాలలో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఉత్సవ కమిటీలు ఎమ్మెల్యే మెచ్చాను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయా గ్రామాల ప్రజలు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా త్వరలో పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమాలలో జెడ్పిటీసీ పైడి వెంకటేశ్వరరావు, కాసాని ప్రసాద్, యల్లా వసంతరావు, ఆలయ కమిటీ నిర్వాహకులు మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గణపయ్యను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే తాటి



*దమ్మపేట ఏజెన్సీ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:*
మండలంలోని నాచారం గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన గణేష్ మండపంలోని కొలువుదీరిన గణపతిని మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజ చేశారు. అన్నదాన కార్యక్రమంలోపాల్గొన్నారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తాటిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జల్లిపల్లి కిషోర్, పుల్లయ్య,యమర్తి సత్యనారాయణ, తోట సురేష్, మురళీ, శ్రీనివాసరావు, సాయి, కృష్ణారారు. కామినేని శ్యామ్ బాబు, శ్రీనివాసరావు, జల్లిపల్లి రామకృష్ణ, కామినేని చంద్రశేఖర్, కందుకూరి చెన్నారావు, శ్యామ్ బాబు, తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

## ముచ్చర్లలో అన్నదానం



*కామేపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయతీలోని బీసీ కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అన్నాదాన కార్యక్రమం నిర్వహించారు. వినాయకునికి పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రంలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, పిఏసిఎస్ చైర్మన్ తీర్ధాల చిదంబరరావు, ఖమ్మం ఏడిఏ ఆఫీస్‌కు చెందిన ఉద్యోగి ధనూరి బాలరాజు, గ్రామస్తులు, భక్తులు, ఉత్సవ కమిటి ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.



## నాగుపల్లి విద్యార్థినికి అక్షరయాన్ పురస్కారం



*దమ్మపేట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:*
మండల పరిదిలోని నాగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినికి అక్షరయాన్ పురస్కారం దక్కింది. అక్షరయాన్ తెలుగు ఉమెన్



రైటర్స్ ఫౌండేషన్ వారు ప్రతీ ఏడాది సాహిత్యంలో వివిధ విభాగాల్లో పురస్కారాలు అందజేస్తారు. ఇందులో భాగంగా 2023 బాల రచయితల బాలికల విభాగంలో నాగుపల్లి పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఏసూరి సాయి నవీనను ఎంపిక చేశారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో అక్షరయాన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుధాశేఖర్, శ్రీలక్ష్మిల ఆద్వర్యంలో సాయి నవీనకు నగదు బహుమతి, జ్ఞాపిక అందజేసి శాలువాతో సత్కరించారు. దీంతో తమ పాఠశాల విద్యార్థిని ఈ పురస్కారం లభించడం పట్ల పాఠశాల హెచ్‌ఎం ఎల్ శ్రీనివాస్ ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. ఇందులో తెలుగు భాషోపాధ్యాయిని సునంద ప్రోత్సాహం మరువలేనిదని ఆయన అన్నారు. అదే విధంగా ఉపాధ్యాఉలు ఉపేందర్ రెడ్డి, పాషా, జి వెంకటేశ్వర్లు, పద్మజా, పార్థసారధి, జగన్మోహన్, శ్రీనివాస్, ముజాహిద్, జావిద్, కోటేశ్వరరావు, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ తదితరులు విద్యార్థినిని అభినందించారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే మంచి ఆరోగ్యం



*కొణిజర్ల,సెప్టెంబర్24,ప్రబాతవార్త:*
కొణిజర్ల మండలం పంచాయతీ నందు స్థానిక కొణిజర్ల సర్పంచ్ కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు సూరంపల్లి రామారావు ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ ఆవరణలో గడ్డి మొక్కలను తొలగించి ప్రతిఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోనే మంచి ఆరోగ్యంతో సాధించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సూరంపల్లి రామారావు, పంచాయతీ సెక్రటరీ రాజేశ్వరి, పంచాయతీ సిబ్బంది, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మెకు రాజకీయపక్షాలు, కార్మిక సంఘాల మద్దతు

*కామేపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:*
కామేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద గత 14 రోజులుగా అంగన్వాడీలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు రాజకీయపక్షాలు, కార్మిక సంఘాలు సంపూర్ణ మద్దతును ప్రకటించాయి.సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు,నాయకులు సతకోటి సత్యనారాయణ, సిరిపు రపు ప్రభాకర్, న్యూడెమోక్రసి జిల్లా నాయకులు కోలా లక్ష్మీనారాయణ ,సీఐటీయూ మండల కార్యదర్శి ఉపతల వెంకన్న,సిపిఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ ఆదివారం సమ్మె శిబిరాన్ని సందర్శించిమద్దతు తెలియజేసిన అనంతరం మాట్లాడారు.అంగన్‌వాడీ టీచర్లు,ఆయాలను ప్రభుత్వం సత్వరమే రెగ్యులర్ చేయాలని,వేతనాలను పెంచి చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అంగన్వాడీ ఉద్యోగుల పట్ల చేస్తున్న వ్యాఖ్యాలకు నిరసనగా ఆమె దిష్టిబొమ్మను దహనం చేశారు.

# అశ్వారావుపేట వార్త

## జాతీయ స్థాయిలో మండల ఆదివాసీ విద్యార్థుల ప్రతిభ



*దమ్మపేట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని దురదపాడు గ్రామానికి చెందిన ఆదివాసీ విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ మేరకు ఆదివారం అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు సదరు విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందించారు. అండర్ 15 సబ్ జూనియర్ క్రీడల్లో దురదపాడు గ్రామానికి చెందిన కుర్సం మోహన్ కృష్ణ బాడ్మింటన్‌లో 3వ స్థానం, కుర్సం పార్ధ సారధి స్టేట్ షటిల్ బాడ్మింటన్‌లో ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే మెచ్చా ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. భవిష్యత్‌లో మరిన్ని బహుమతులు సాధించి మంచి పేరుతెచ్చుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఉపాధ్యాయులు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## చరణ్‌ను అరెస్టు చేయడాన్ని ఖండించిన ప్రభాకర్

*అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:*



సిపిఐఎంఎల్ ప్రజాపంథా భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్‌ను చర్ల సిఐ అక్రమంగా అరెస్టు చేయడాన్ని ప్రజాపంథా పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ గొత్తికోయలు సాగు చేస్తున్న పోడుభూములకు పట్టాలు ఇవ్వాలని భద్రాచలం ఐటిడిఎ పిఓ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేయడం కోసం ప్రచారం చేస్తున్న కొండా చరణ్‌ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వెంటనే చరణ్‌ను బేషరతుగా విడుదల చేయాలని గోకినేపల్లి ప్రబాకర్ డిమాండ్ చేశారు.

## మాలధారులచే సామూహిక సూర్య నమస్కారాలు



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త*
గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని శ్రీ లక్ష్మి గణపతి ఆలయం వద్ద ఉత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. 7వ రోజు ఉత్సవాలలో భాగంగా గణపతి మాలధారులతో వేద పురోహితులు ప్రత్యేక పూజలు చేశారు. గణపతి దీక్ష తీసుకున్న గణపతి మాలధారులచే ఆదివారం స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కల్యాణ మండపం నందు సూర్యభగవానుడి ప్రతీకరమైన రోజు కావడంతో అరుణహోమంతో పాటు సామూహిక సూర్య నమస్కారాలను ఘనంగా నిర్వహించారు. అదే విధంగా స్వామివారికి 108 రకాల ద్రవ్యములతో అభిషేకములు, గణపతి హోమంను వైభవంగా జరిపారు.

# ప్రజా ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం: కిచ్చెల



**కారేపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించి వారి స్వలాభం కోసం అనుసరిస్తున్న పాలక విధానాలు నేడు అన్ని రంగాల్లో దేశాన్ని తీవ్ర సంక్షోభం వైపు తీసుకెళ్తున్నారని సిపిఐ ఎంఎల్ ప్రజా పంద రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిచ్చెల రంగారెడ్డి అన్నారు మండల కేంద్రమైన కారేపల్లి లో ఆదివారం పార్టీ జిల్లా రాజకీయ శిక్షణా తరగతుల్లో జాతీయ అంతర్జాతీయ పరిస్థితులపై మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వందేశ మొత్తం సంపదలను కార్పొరేట్ వర్గాలైన ఆదాని, అంబానీ తదితరులకు కట్ట పెడుతున్నారని విమర్శించారు పది సంవత్సరాలుగా అధికారం వెలగబెడుతున్న బిజెపి సర్కార్ అబద్ధాలతో, అసత్యాలతో, ఉద్వేగాలతో, విద్వేషాలతో తప్పుడు సమాచారంతో దేశాన్ని మొరటుగా వందల సంవత్సరాల వెనక్కి నడిపిస్తుందన్నారు స్వాతంత్ర్య ఉద్యమం వెలికి తీసిన సమస్యల పరిష్కారానికి, స్వాతంత్ర్యానంతరం జరుగుతున్న అందులో అనేక లోపాలున్నప్పటికీ ప్రయత్నాలు అన్నిటిని అడ్డం కొట్టి దేశాన్ని పచ్చి మితవాద ఫాసిస్టు తరహా పరిష్కారాల వైపు లాగేస్తుందని ఆరోపించారు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, దానికి ప్రాణవాయువు అందించే లౌకికతత్వం జవసత్వాలనిచ్చే సామాజిక న్యాయంపై ఈ మనువాదులు ముప్పేట దాడికి దిగారు అన్నారు ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడానికి, భారత రాజ్యాంగంలో పొందుపరచిన వ్యవస్థలన్నింటినీ హిందుత్వ శక్తులు తొలి చేస్తున్నాయని తెలిపారు పాలకుల విధానాల వలన దేశం తీవ్రమైన సంక్షోభంలో కూరుకు పోయిందని ఆయన విమర్శించారు. సమస్యలకు కారణమైన పాలకుల మీద ప్రజలు బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ రాజకీయ తరగతులలో మోడీ ప్రభుత్వందేశ మొత్తం సంపదలను కార్పొరేట్ వర్గాలైన ఆదాని, అంబానీ తదితరులకు కట్టబెడుతేన్నారనీ విమర్శించారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ప్రజలు పేదరికాన్న, నిరుద్యోగాన్ని, రైతులు అప్పుల పాలు కావటం జరిగిందన్నారు. పాలకుల విధానాల వలన దేశం తీవ్రమైన సంక్షోభంలో కూరుకు పోయిందని ఆయన విమర్శించారు. సమస్యలకు కారణమైన పాలకుల మీద ప్రజలు బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ రాజకీయ తరగతులలో మనువాదం అనే అంశం మీద ఆవుల అశోకు ప్రసంగించారు. ఈ తరగతులలో జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు, సివై పుల్లయ్య, ఆర్ శివలింగం, జి రామయ్య, కంకణాల అర్జున్ రావు, ఏ వెంకటరెడ్డి, టీ ఝాన్సీ లక్ష్మి, ఆవుల మంగతాయి, బందెల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీ గైనిక్ సీటు సాధించిన నివేదిత



**కారేపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :**

నీట్ పీజీ ఎంట్రన్స్‌లో కారేపల్లి నిర్మల స్కూలు పూర్వ విద్యార్థిని డాక్టర్. బానోతు నివేదిత మంచి ప్రతిభను కనపరచి, ఆలిండియా లెవెల్ లో మొదటి రౌండ్ లోనే ప్రభుత్వ సిద్ధార్థ మెడికల్ కాలేజీ విజయవాడలో స్త్రీ ప్రసూతి నిపుణురాలు కావడం కోసం ఎమ్ ఎస్ ఓబిజి గైనిక్ విభాగంలో సీటు సాధించింది. నీట్ పీజీ ఎంట్రన్స్ లో 455 మార్కులు సాధించి, కేటగిరిలో ఆల్ ఇండియా 313 ర్యాంకు, రాష్ట్రంలో 2030 ర్యాంకు, ఆల్ ఇండియా జనరల్ విభాగంలో 30840 ర్యాంకు, సాధించింది. కారేపల్లి లో ప్రాథమిక విద్యాభ్యాసం 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు కారేపల్లి లోని నిర్మల స్కూల్లో చదివింది. 2014లో 10వ తరగతి లో 9.5 జిపిఎ తో మండల సెకండ్ వచ్చింది 2016లో ఖమ్మంలోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో ఇంటర్‌లో 968 మార్కులు సాధించింది. 2016 నుండి 2021 వరకు గుంటూరులోని కాటూరి మెడికల్ కాలేజీలో ఎమ్‌బిబిఎస్ పూర్తి చేశారు. తండ్రి, బానోత్ రాందాస్ ప్రభుత్వ టీచరు. ప్రస్తుతం టిఎస్‌యూటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్నారు. తల్లి బానోతు భారతి సిపిఎం పార్టీ నాయకురాలు. చెల్లి బానోతు నిఖిత, తిరుపతిలోని పద్మావతి మెడికల్ కాలేజీలో ఎమ్‌బిబిఎస్ ఫైనల్ ఇయర్ చదువుతోంది. విద్యార్థిని నివేదిత మాట్లాడుతూ పేదవారికి నాణ్యమైన ఉచిత వైద్యం అందించడమే తన లక్ష్యం అన్నారు. ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలకు వైద్యం అందించడమే తన ముందున్న తక్షణ కర్తవ్యం అన్నారు. తాను మెడిసిన్ చదివే సందర్భంలో కారేపల్లి లోని డాక్టర్ సామినేని రాఘవులు చాలా గైడ్ చేశారని, నిర్మల స్కూలు ఉపాధ్యాయులు, మరియు కారేపల్లి కి చెందిన పెదలు చాలామంది సపోర్టుగా నిలిచారని, అందరికీ ధన్యవాదములు తెలియజేశారు. నివేదిత పీజీ సీటు సాధించడం పట్ల ఎమ్‌పిపి, ఎమ్. శకుంతల, జడ్‌పిటిసి, వి. జగన్. కారేపల్లికి చెందిన ప్రముఖులు, విద్యావేత్తలు, గ్రామ పెద్దలు, సిపిఎం పార్టీ నాయకులు కే. నాగేశ్వరరావు, ఎమ్. సత్యనారాయణ, వజ్జా. రామారావు బాదావత్ రాములు, వాంకుడోత్ గాంధీ, చీమలపాడు సర్పంచ్ మాలోత్ కిషోర్ తదితరులు అభినందించారు.

# ప్రభుత్వ లక్ష్యం నెరవేరేనా- నత్త నడకన మన ఊరి మనబడి పనులు

## బిల్లులు రావట్లేదని పనులలో జాప్యం





**కారేపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :**

ప్రస్తుత విద్యా సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన పాఠశాలల్లో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా నిధులు మంజూరు చేసి పాఠశాలల్లో అసంపూర్తిగానే పనులు జరుగుతుండడంతోపాటు నిర్మాణం పూర్తి కావాల్సిన టాయిలెట్ల ప్రారంభించకపోవడం జరుగుతుంది సింగరేణి మండలంలో 24 పాఠశాలల్లో రెండు కోట్ల 25 లక్షల 46వేల 943 రూపాయలు టాయిలెట్స్‌కు 43 లక్షల 20వేల రూపాయలు కిచెన్ షెడ్లకు 21లక్షల 60వేల రూపాయలు వ్యయం చేయాల్సి ఉంది అయితే ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం సుమారు 71లక్షల 20 వేల రూపాయలు మాత్రమే ఖర్చు చేసినట్లు తెలుస్తుంది మండల పరిధిలో పేరుపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 13 లక్షల రూపాయల వ్యయంతో మన ఊరు మనబడి కార్యక్రమం కింద పనులు ప్రారంభించిన నత్త నడిపిన కొన డైనింగ్ హాలు పనులలో అసంపూర్తిగా ఉండడంతో పాటు టాయిలెట్ నిర్మాణపు పనులు ప్రారంభించలేతు విద్యుత్తు ఇతర పనులు కొంతమేర పూర్తయిన ఇంకా జరగాల్సి ఉంది ఈ పాఠశాలలో ప్రధానంగా కోతుల బెడద తీవ్రతరంగా ఉంది చేసిన పనులు కూడా పూర్తిస్థాయిలో జరగలేదు ఇదే పరిస్థితి అనేక పాఠశాలల్లో కొనసాగుతున్నట్లు తెలుస్తుంది పనుల పర్యవేక్షణ లోప భూయిష్టంగా ఉండటంతో పాటు చేసిన పనులకు బిల్లులురావడం లేదనేది కొందరు ఆరోపిస్తున్న విషయం ప్రస్తు విద్యా సంవత్సరంలోనే అన్ని సదుపాయాలు సమకూర్చాలని లక్ష్యానికి చేరుకుంటారా అనేది ప్రశ్నార్థకంగా మారుతుంది ఇకపోతే ఈ పనులను పర్యవేక్షిస్తున్న ఐటీడీఏ అధికారుల పర్యవేక్షణ కొరబడినట్లుగా తెలుస్తుంది ఇప్పటికైనా మంజూరైన పనులకు సంబంధించి సకాలంలో నిధులు విడుదల చేస్తూ విద్యార్థులకు ఉపయోగపడేలా ప్రభుత్వ పాఠశాలలో ఉండాలని స్థానిక ప్రజలు భావిస్తున్నారు.

## మహిళ రిజర్వేషన్ బిల్లు అసమగ్రం

**వైరా, సెప్టెంబర్24, ప్రబాతవార్త:**

పార్లమెంటు ఆమోదం పొందిన మహిళ రిజర్వేషన్ బిల్లు అసమగ్రంగా ఉందని చట్టసభల్లో మహిళ రిజర్వేషన్ అమలుకు ఐదు సంవత్సరాల సమయం ఇవ్వడం సరికాదని వైరా మాజీ ఎంపిపి బొంతు సమత అనాననరు. ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో జరిగిన స్టడీ సర్కిల్‌లో మహిళ రిజర్వేషన్ బిల్లుపై ఆమె మాట్లాడుతూ 1996లో చట్టసభల్లో మహిళ రిజర్వేషన్ బిల్లు కోసం ప్రయత్నాలు చేసిన 2023 వరకు ఆమోదం పొంది లేదని అన్నారు. పార్లమెంటు ఆమోదం పొందిన తర్వాత వచ్చే ఎన్నికల్లో కాకుండా తర్వాత వచ్చే ఎన్నికల్లో అమలు చేయడం అంటే ప్రభుత్వం ఎన్నికల లబ్ది కోసమే ప్రస్తుత ప్రయత్నం అన్నారు. దేశంలో రోజురోజుకు మహిళలు జీవన భద్రత లేకుండా పోయిందని అన్నారు. మహిళలపై సామూహిక దాడులు జరుగుతున్నాయని అన్నారు.






## భిక్యతండాలో నిత్యం అన్నదానం ఏర్పాటు

**కారేపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని అప్పాయిగూడెం పంచాయతీ భీక్య తండా గ్రామంలో ఎమ్మెల్యే శ్రీ లావుడియ రాములు నాయక్, ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడియ జీవన్ లాల్ అనుచరుడు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా వీరన్న దంపతుల ఆధ్వర్యంలో గ్రామంలో నవరాత్రులలో భాగంగా అన్న దానాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి కారేపల్లి రూరల్ సిఐ తిరుపతి రెడ్డి, ఎస్.ఐ రామారావులు ముఖ్యఅతిథిగా పాల్గొని అన్న దానంలో పాల్గొన్నారు. కమిటి సభ్యులు సిఐ, ఎస్ఐ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అన్నదానం చేయడం ఎంతో గొప్ప మనసు ఉంటే చేస్తారని అన్నారు. ఒక పూట భోజనం పెట్టడం మహా పుణ్యమని తెలిపారు. వాడ వాడల గణేశుని పూజిస్తున్నారని వారు తెలిపారు స్థానిక సర్పంచ్ అజ్మీరా అరుణ, ఉప సర్పంచ్ భూక్యా రాజేష్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వాంకుడోత్ కరణ్ సింగ్, యూత్ నాయకులు రాంకీ, కమిటీ సభ్యులు దేవిలాల్ కిషోర్, వంశీ, ప్రశాంత్, సాయి, సంతు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో పర్యటించిన మదన్‌లాల్



**వైరా, సెప్టెంబర్24, ప్రబాతవార్త:**

వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ ఆదివారం వైరా మున్సిపాలిటీలో పర్యటించారు. వైరా మసీద్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు లక్ష రూపాయలను మసీద్ కమిటీ వారికి ఇస్తానని చెప్పిన మదన్‌లాల్ రూ.50వేలను మసీద్ కమిటీ అధ్యక్షుడికి అందించారు. మరో రూ.50వేలను రెండు రోజుల్లో వారికి ఇస్తానని తెలిపారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హాస్పిటల్ నుండి ఇంటికి వచ్చిన తెలుగుదేశం మండల అధ్యక్షులు చెరుకూరు చలపతిరావు ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైరా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, కౌన్సిలర్ డాక్టర్ దారెల్లి కోటయ్య, కొత్తా వెంకటేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, దొంతబోయిన వెంకటేశ్వర్లు, బొగ్గుల శ్రీనివాస్‌రెడ్డి, యండ్రాతి గోపాలరావు, మూల దుర్గా, సరిపూడి కోటేశ్వరరావు, రెబ్బవరం సర్పంచ్ సాదం రామారావు, కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, ఏలూరు నర్సింహారావు, వల్లెపు రాము, కౌసర్, ఆదూరి ప్రేమ్‌కుమార్, మణిదీప్, సింగవరపు నరేష్, వేల్పుల నారాయణ, కోసూరి రమక్రిష్ణా, చట్ల దానయ్యా, ముస్లీం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్టు అవరణలో తుప్పు పడుతున్న " సైన్ బోర్డు "

## నిధులు వృథా ...!

## దర్శనమిస్తున్న ఖాళీ బోర్డు

సత్తుపల్లి, సెప్టెంబర్ 24, (ప్రభాతవార్త):



ఏ లక్ష్యం కోసం నిధులు డ్రా చేసి ఖర్చు చేశారో ఆ లక్ష్యం నెరవేరక పోయేసరికి అట్టి నిధులు వృథా అయ్యాయని ఆ శాఖ తీరుపై విమర్శలు వస్తున్నాయి. రాజుల సొమ్ము రాళ్ల పాలైనట్లు అన్న సామెతలా అటవీ శాఖ కార్యాలయంలో వేలాది రూపాయలు ఖర్చు చేసిన సైన్ బోర్డు వివరాల్లోకి వెళితే సత్తుపల్లి అటవీ రేంజ్ కార్యాలయంలో ఓ చెట్టుకు దాదాపుగా రెండేళ్లకు పైగా నిలబెట్టి ఉంచారు. దీనిని తయారు చేయడానికి దాదాపు రూ. 1 లక్ష వెచ్చించినట్లు తెలుస్తుంది. ఇన్ని వేల రూపాయలు ఖర్చు చేసినా వృథాగా కార్యాలయం ఆవరణలో ఆరుబయట పెట్టడం వల్ల వర్షానికి తడిచి, ఎండకు ఎండి తుప్పు పడుతుందని విమర్శలు వస్తున్నాయి. అదే వస్తువు మన ఇంటి వద్ద చేయించుకుంటే పొదుగా, జాగ్రత్తగా వాడుకుంటామని, ఇది ప్రభుత్వ సొమ్ము కాబట్టే ఇష్టానుసారంగా ఆరు బయట పడేశారని ఆరోపణలు లేక పోలేదు. హరితహారం పేరుతో మొక్కలు పెంచుతున్న ప్రాంతంలో ఈ ఐరన్ బోర్డుపై మొక్కల వివరాలు రాసి ఏర్పాటు చేయడానికి తెచ్చారని తెలుస్తుంది. ఇక్కడ పని చేసి బదిలీపై వెళ్లిన రేంజర్ వెంకటేశ్వర్లు హయాంలో దీనిని తయారు చేయిచారని, దాదాపు రూ. 1 లక్ష మేరకు నిధులు ఖర్చు చేసి ఉంటారని, కానీ బోర్డు ఉపయోగించడంలో నిర్లక్ష్యం చేయడంతో తుప్పు పట్టి శిథిలమై పోతుందని ఆ శాఖ తీరుపై విమర్శలు వస్తున్నాయి. దీని కోసం ఏ నిధుల నుండి ఖర్చు చేశారో అట్టి నిధులు వెచ్చించినందుకు ఉపయోగం లేకుండా కార్యాలయంకు వచ్చిన వారికి దర్శనమిస్తూ కనిపిస్తుంది. ఇప్పటికైనా అధికారులు దీనికి ఉపయోగంలోకి తెస్తారో లేదో వేచి చూద్దాం.

# సత్తుపల్లి వార్త



## గణపతి మండపాలను దర్శించుకున్న ఎమ్మెల్యే సండ్ర



కల్లూరు, సెప్టెంబర్ 24, (ప్రభాతవార్త)

కల్లూరు పట్టణంలో పలు ప్రాంతాల్లో ఆయా వినాయక కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను ఆదివారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్లూరు, శాంతినగర్ 1, 2, 3లలో, ఏకలవ్య నగర్‌లో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో, పుల్లయ్య బంజర్ వీధిలో రెండు విగ్రహాలను, వెల్లంకి ఎస్టేట్, కల్లూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో, బొమ్మరిల్లు కాలనీ, కప్పలబంధం రోడ్డు, డబుల్ బెడ్రూం కాలనీలలో ఆయా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి పందిర్లలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆర్యవైశ్య కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సండ్ర ప్రారంభించారు. ఆయా కమిటీల వారు ఎమ్మెల్యే సండ్రను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, మండల నాయకులు, భక్తుల తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించటంలో విఫలమైన ప్రభుత్వం




పెనుబల్లి, సెప్టెంబర్ 24, (ప్రభాతవార్త)

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించటంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం వీయం. బంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కల్లూరు పరిధిలోని అంగన్‌వాడీ జనరల్ బాడీ సమావేశం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చలమాల విఠల్‌రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పెనుబల్లి మండలంలోని 42 మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు సిఐటియులో చేరారు. వారికి సిఐటియు కండువాలతో జిల్లా కార్యదర్శి తుమ్మ విష్ణు, కళ్యాణ వెంకటేశ్వరరావులు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 ఏళ్ళ తెలంగాణ ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందన్నారు. తెలంగాణ రాష్ట్ర పాలనలో అంగన్‌వాడీల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం దృష్టి సారించకపోవడం వల్లే రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు సమ్మెకు దిగారన్నారు. సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు పోరాడాతమని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలి నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు జాజిరి శ్రీనివాస్, డివైఎఫ్ఐ నాయకులు సర్వేశ్వరరావు, అంగన్‌వాడీ సంఘం జిల్లా నాయకులు కోటేశ్వరి, కాంగ్రెస్ నాయకులు వడ్లమూడి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ శ్రీనివాస్ అంతిమ యాత్రలో ఎమ్మెల్యే

సత్తుపల్లి, సెప్టెంబర్ 24, (ప్రభాతవార్త):



సత్తుపల్లి మండలం, బుగ్గపాడు గ్రామ ఉప సర్పంచ్ బొద్దు శ్రీనివాసరావు అనారోగ్యంతో మృతి చెందారు. బుగ్గపాడు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు బొద్దు శివ కుమార్ సోదరుడైన ఉప సర్పంచ్ శ్రీనివాసరావు మృతి సమాచారాన్ని తెలుసుకొని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదివారం ఆయన స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంతిమ యాత్రలో ఎమ్మెల్యే సండ్ర పాల్గొన్నారు. ఎమ్మెల్యే సండ్రతో పాటు కాకర్లపల్లి సొసైటీ అధ్యక్షులు తుమ్మూరు శ్రీరామ్ ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్‌లు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

## కొండా చరణ్ అరెస్టు పట్ల ఖండన

తల్లాడ, సెప్టెంబర్ 24, (ప్రభాతవార్త)

సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్‌ను చర్ల పోలీస్‌లు అక్రమంగా అరెస్టు చేయటాన్ని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు ఖండించాలని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా ఖమ్మం జిల్లా నాయకులు ఎస్‌కె. లాల్‌మియా, మండల కార్యదర్శి కె. వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి డి. శ్రీనివాసరావులో ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొండా చరణ్‌ను బే షరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సండ్ర



తల్లాడ, సెప్టెంబర్ 24, (ప్రభాతవార్త)

తల్లాడ శ్రీ కృష్ణ గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గణేష్ మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు గణనాధుని ఆశీస్సులు ఉండాలని, వినాయక చవితి ప్రజలందరూ సంతోషంగా జరుపుకునే కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, దూపాటి భద్రరాజు, దుగ్గిదేవర వెంకటలాల్, షేక్ ఈసుబ్, దగ్గుల శ్రీనివాసరెడ్డి, గుండ్ల వెంకటి, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, మొక్క నరసింహారావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**కేశవాపురంలో అన్నదానం..**

మండల పరిధిలోని కేశవాపురంలో గల శ్రీ సీతారామాంజనేయస్వామి వారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనిగండ్ల అలేఖ్య అశోక్, ఉప సర్పంచ్ రావూరి ఇశ్రాయేలు, సీతారామాంజనేయ ఆలయ చైర్మన్ కట్టా రమాకాంత్, విడిసి చైర్మన్ వనిగండ్ల మాధవరావు, వనిగండ్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డి పోటీల్లో బాలభారతి కి ప్రథమ బహుమతి



తల్లాడ, సెప్టెంబర్ 24, (ప్రభాతవార్త)

తల్లాడ బాలభారతి విద్యాలయంకు చెందిన విద్యార్థులు మండల స్థాయిలో నిర్వహించిన కబడ్డి పోటీల్లో ప్రథమ బహుమతి దక్కించుకున్నారు. మూడు రోజుల పాటు జరిగిన క్రీడా పోటీల్లో విద్యార్థులు వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. ఈ సందర్భంగా విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ కొటగిరి ప్రవీణ్, తాళ్ళూరి రామారావు అభినందించారు.

## గణేష్ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న కొండూరు



కల్లూరు, సెప్టెంబర్ 24, (ప్రభాతవార్త)

సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్ కల్లూరులోని బొమ్మరిల్లు ఎస్టేట్‌లో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు మట్టూరి జనార్ధన్, నాగిరెడ్డి, వేణు,వంశీ, పోతురాజు, వెంకటరెడ్డి, మురళి, రమేష్, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, కాటేపల్లి కిరణ్, మైబు, తుమ్మలపల్లి వీరభద్రరావు, లోకేష్, వెంకటరత్నం, లక్ష్మణ్, మండల నాయకులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ ఉత్సవాల్లో కొండూరు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాటేపల్లి కిరణ్, పసుమర్తి రాంబాబు, నాగబండి శ్రీను, భాస్కర్‌రావు, పుల్లారావు, దారా రామారావు, మట్టూరు జనార్ధన్, అభిలాష్, మద్దినేని లోకేష్, మైబు, వెంకటరత్నం, లక్ష్మణ్, పాల్గొన్నారు.

## పుల్లయ్య బంజర్‌లో గణపతి నవరాత్రి ఉత్సవాలు



కల్లూరు, సెప్టెంబర్ 24, (ప్రభాతవార్త)

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ రామాలయంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు. కటికి నరసింహారావు, జ్యోష్ణికాదేవి, వేదాం శివ, కొమరయ్య దంపతులు పీటలమీద కూర్చుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బండుల సత్య మాణిక్యాలరావు, శ్రీనివాసరావు, కాకిత రామారావు, భాస్కర్, సత్య, ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకు విరాళాలు అందచేసిన విజయమ్మ



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:**
గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కొరట్లగూడెం, ఆరెగూడెం, ఆచార్లగూడెం, గువ్వలగూడెం, ముజ్జుగూడెం, అనాసాగరం, సదాశివపురం గ్రామాలలోని వినాయకుడి విగ్రహాల మండపాలను ఆదివారం పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి సతీమణి కందాళ విజయమ్మ సందర్శించి ప్రత్యేక పూజలు చేసారు. ఆయా వినాయక మండపాల నిర్వాహకులకు గాను ఒక్కొరికి రూ.10వేల చొప్పున ఆమె విరాళాలను అందచేసారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల రైతుబంధు కన్వీనర్ శాఖమూరి సతీష్, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్‌ల అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, అనాసాగరం సర్పంచ్ పాపినేని కరుణశ్రీ, ఎంపిటిసి మెంబర్ మేళ్ళచెరువు అరుణ, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, నంబూరి సత్యనారాయణ, లింగం యలమంద, పాపినేని వెంకటనారాయణ, బచ్చలకూరి శ్రీనివాసరావు, దేగల నర్సింహారావు, దేగల మమత తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు ప్రజల సుఖశాంతులే పొంగులేటి లక్ష్యం





**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :**
పాలేరు ప్రజలు సుఖశాంతు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని మండల పరిధిలోని కొక్కిరేణి ఎర్రగడ్డ గోపిలపురం తిమ్మక్కపేట తెట్టెలపాడు పిండిప్రోలు తిరుమలాయపాలెం గ్రామాల్లో గణేష్ విగ్రహ ఉత్సకమిటీలకు పూజా సామాగ్రి కొరకు 5000 రూపాయలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సాయం అందించారు. ఈ సహాయాన్ని పొంగులేటి ప్రసాద్ రెడ్డి చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఈ సహాయాన్ని అందించారు. మొదట కొక్కిరేణి స్టేజి వద్ద శీనన్న అభిమానులు పెద్ద ఎత్తున వారికి ఘన స్వాగతం పలికారు సుమారు 200 బైకులతో ర్యాలీ నిర్వహించారు. మొదట గ్రామంలో గణేశుడికి పూజలు న్విహించిన పొంగులేటి ప్రసాద్ రెడ్డి చావా శివరామకృష్ణ రామ సహాయం నరేష్ రెడ్డి బెల్లం శ్రీనివాస్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలేరు ప్రజల కష్టాలు తొలగిపోవాలని ప్రజలంతా సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని గణేష్‌ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయబోతున్నారన్న సమాచారంతో శీనన్న అభిమానులు పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంకో రెండు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నందున పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నుండి పోటీ చేస్తారని అభిమానులు ఎంతో ఉత్సహంతో భారీ ఎత్తున ప్రజలు పార్టీలకు అతీతంగా గణేష్ పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ చామకూరి సురేందర్ ఎర్రగడ్డ సర్పంచ్ గడ్డి కొప్పుల రాజు తిమ్మక్కపేట సర్పంచ్ చుంచు రాములు తిమ్మకపేట మాజీ సర్పంచ్ సంద్ర వెంకటేశ్వర్లు పిండిప్రోలు మాజీ సర్పంచ్ తాతా బిక్షమయ్య కర్నాటి శ్రీనివాసరావు బత్తుల రవికుమార్ మట్టపల్లి చంద్రారెడి యన్నం సుధాకర్ రెడ్డి జాల కిరణ్ పోట్ల వరప్రసాద్ వాలూరు సత్యనారాయణ పత్తి నాగేశ్వరరావు గడ్డి కొప్పుల వినోద్ ఆలస్యం నరేందర్ యరగాని లాలయ్య వడ్డే హరీష్ దొడ్డ గురవయ్య చామకూరి శ్రీనివాస్ రావూరి యాకూబ్ రావు కొలిచలం వెంకటేశ్వర్లు గుగులోత్ వీరన్న పునులూరి సురేష్ టెంకటి నాగేశ్వరరావు చామకూరి నరసయ్య చల్లా వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# కమల్‌రాజు గెలుపు వల్లబి నుంచే ప్రారంభం కావాలి





**ముదిగొండ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
బీఆర్ఎస్ పార్టీ మండల రైతు కన్వీనర్ పోట్ల వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు ఆదేశాల మేరకు వల్లబి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మండల ఎంపీపీ సామినేని ప్రసాద్, జడ్పీటీసీ పసుపులేటి దుర్గా, వెంకట్, గ్రామ సర్పంచ్ కృష్ణకుమారిలు పాల్గొని ఈ సమావేశంలో కార్యకర్తలకు పలు సూచనలతో పాటు లింగాల కమల్‌రాజ్ గెలుపుకు ఏ విధంగా కృషి చేయాలో వారికి సలహాలు, సూచనలు అందించారు. లింగాల కమల్‌రాజు మధిర నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపుకు మన వల్లభి గ్రామం నుండే అత్యధిక మెజార్టీ తెచ్చి గెలుపుకు మన గ్రామం నుండే నాంధి పలకాలని ప్రతి కార్యకర్తకు వారు పిలుపునిచ్చారు. 100ఓట్లకు ఒకరు ఇన్‌చార్జ్‌గా నియమించుకొని మనం గతంలో ఇచ్చిన మెజార్టీ కంటే ఇప్పుడు అత్యధికంగా మెజార్టీని ఇచ్చి మన ఎమ్మెల్యేని గెలిపించుకొని పంపాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని వారు అన్నారు. ప్రభుత్వం చేపట్టిన అద్భుతమైన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్ళి చెప్పాలన్నారు. గ్రామాలలోని కార్యకర్తలు, ఓటర్లందరూ కలిసి లింగాల కమల్‌రాజును ఎమ్మెల్యేగా గెలిపించి వచ్చే నూతన సంవత్సరానికి గిఫ్ట్‌గా ఇవ్వాలన్నారు. ప్రతి కార్యకర్తను గుండెలలో పెట్టుకొని చూసుకొని మన కమల్‌రాజ్ ఉండగా మనకే ఇబ్బంది లేదని అందరం కలిసి పని చేస్తే కమల్‌రాజు విజయం పెద్ద కష్టమేమీ కాదన్నారు. ఈ సమావేశంలో ముదిగొండ ఎంపీపీ హరిప్రసాద్, జడ్పీటీసీ పసుపులేటి దుర్గా వెంకట్, రైతు కన్వీనర్ పోట్ల ప్రసాద్, గ్రామ సర్పంచ్ పోట్ల కృష్ణకుమారి, కార్యకర్తలు, వల్లభి గ్రామ బీఆర్ఎస్, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలి

**కురవి, సెప్టెంబర్24, ప్రభాతవార్త**
అంగన్వాడీ టీచర్లు గత 14రోజులుగా సమ్మె చేస్తున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి వారిని రెగ్యులర్ చేయాలని టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కొదండరాం డిమాండ్ చేశారు. ఆదివారం మండలకేంద్రంలో సమ్మెలో పాల్గొన్న అంగన్వాడీలకు మద్దత ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనేక సంవత్సరాలుగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా అంగన్వాడీలతో రాష్ట్ర ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తున్నారన్నారు.




## గణేష్ మండపాల వద్ద అన్నదానాలు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:**
వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నేలకొండపల్లి గ్రామంలోని వివిద ప్రదేశాలు, కూడళ్ళలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద ఆదివారం అన్నదానలాను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, నాయకులు రాజపుత్ర శ్రీనివాససింగ్, కొండా కనకప్రసాదు, సామాల కోటేశ్వరరావు, పగిడికత్తుల రాంబాబు, గణేష్ మండపాల ఉత్సవ కమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## బిజేపి పాలనకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:**
బిజేపి మతోన్మాద, అరాచక పాలనను అంతమొందించేందుకు మహిళలు అందరూ ఐక్యంగా ఉద్యమించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి పిలుపు నిచ్చారు. బిజేపి మహిళా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అక్టోబర్ 5వ తేదీన డిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఐద్వా ఆధ్వర్యంలో చేపట్టనున్న భారీ నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ ఆసంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన జీపు జాతా ఆదివారం మూటాపురం గ్రామంకు చేరుకుంది. మాచర్ల భారతి మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న మారణకాండను ప్రజల నుంచి దృష్టి మరలించి రానున్న ఎన్నికలలో బిజేపి పార్టీ లబ్ది పొందేందుకు మహిళా బిల్లును తెచ్చిందని ఆమె అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలని, మహిళల హక్కుల రక్షణ, భద్రత కోసం భరోసా కల్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ, జిల్లా అధ్యక్షురాలు బండి పద్మ, ఐద్వా మండల కార్యదర్శి బెల్లం లక్ష్మీ, నాయకులు మేరుగు రమణ, సుమతి, ఎస్‌కే.బేబీ, అమరావతి, భూక్య జ్యోతి, సిరికొండ వెంకట్రావమ్మ, శ్యామలేటి పద్మ, పడిశాల పుణ్యవతి, వీరమ్మ, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కొండ చిలువను అడవిలో వదిలిన పారెస్ట్ అధికారులు

**ముదిగొండ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో ఆదివారం 12అడుగుల కొండచిలువ ప్రత్యక్షమైంది. వివరాల్లోకి వెళితే ముదిగిండలో కామ స్రవంతి అనే గృహిణి ఇంటిలో 12అడుగుల కొండచిలువ కనిపించడంతో ఇంట్లో ఉన్న వారంతా ఒక్కసారిగా భయపడ్డారు. చుట్టుపక్కల వారికి సమాచారం ఇవ్వగా వారి సహాయంతో ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వగా, ఫారెస్ట్ అధికారులు వచ్చి కొండచిలువను పట్టుకొని అడవిలో వదిలిపెట్టారు.

# ఇదెక్కడి న్యాయం ?

**ఆర్అండ్‌బిలో**
**అటవిక రాజ్యం**
**పనులు చేయించుకున్నారు**
**-బిల్లులు ఎగ్గొట్టారు**
**ఏళ్ళు గడుస్తున్నా**
**దిక్కులేని దుస్థితి**
**గగ్గోలు పెడుతున్న కాంట్రాక్టర్లు**





**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

వరదలతో దెబ్బతిన్న రహదారుల మరమ్మతుల విషయంలో ఆర్అండ్‌బి వేస్తున్న వేషాలు అనాగరికంగా ఉన్నాయి. అశ్వారావుపేట మండలం గుమ్మడవల్లి-రంగాపురం గ్రామాల మధ్య పారుతున్న పెదవాగు వద్ద ఈ ప్రభుత్వ శాఖ నిర్వాకం తెలిస్తే ముక్కున వేలేసుకుంటారు. 22 నెల్లక్రితం ఓ కాంట్రాక్టర్‌తో ఇక్కడ లోలెవెల్ కాజ్‌వే (తాత్కాలిక) కట్టించుకుని, ఆతనికి ఇప్పటిదాకా బిల్లులు చెల్లించలేదు. తుమ్మల నాగేశ్వరరావు అనే స్థానికుడితో హడావిడిగా పనిచేయించుకుని, మొండి చేయి చూపిస్తున్నారు. అసలు విషయానికి వస్తే., 2021 సంవత్సరం ఆగష్టు నెలలో వచ్చిన భారీ వర్షాలకు ఈ వాగుమీద అంతకుముందెప్పుడో నిర్మించిన సప్టా కొట్టుకుపోయింది. దీంతో అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతాయనే ఆలోచనతో.,స్థానిక ఆర్అండ్‌బి ఇంజనీర్లు తిరిగి దాన్ని పునరుద్ధరించారు. 04.12.2021 నుంచి 09.12.2021 తేదీల మధ్యన పూర్తిచేశారు. అదెలాగా ? వాగు ఉధృతి ఆగష్టులో వచ్చి తుడిచిపెట్టుకుపోతే, ఆ తరువాత నాల్గు నెల్లకి గానీ అధికారులు దీనివైపు చూడలేదు. ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతుంటే పలు దినపత్రికలు ఈ విషయాన్ని ప్రముఖంగా ప్రచురించాక అప్పుడు వాళ్ళలో కదలిక వచ్చింది. ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు కూడా దీన్ని పరిశీలించి, ఏదోఒకటి చేసి పరిస్థితిని చక్కదిద్దమని చెప్పాక గానీ బండి కదిలింది. ఉన్నతాధికారులు స్థానిక ఇంజనీర్ల వెంటపడటం మొదలెట్టారు. "మీరు ఏదోలా కిందామీదా పడి సప్టా సరిచేయాలని" హుకుం జారీ చేశారు. నిజానికి ఇది "ఎఫ్‌డిఆర్" అంటే వరదలకు దెబ్బతిన్న ప్రజాహిత పనుల పునరుద్ధరణ అనేది అత్యవసరవగా తీసుకుంటారు. వీటికి టెండర్లు ఉండవు. సాధారణంగా ఈ ప్రభుత్వ శాఖలో పనులు చేసే ఏదేని కాంట్రాక్టర్‌లను బతిమాలి.,ముందు కథ నడిపిస్తారు. తర్వాతెప్పుడో గ్రాంటు వస్తే అప్పుడు తీసుకోవడం ఇది సర్వసాధారణం. ఆ బాధలన్నీ డిఇఇ-ఎఇ స్థాయి ఇంజనీర్లే పడాల్సి వస్తుంది. ఇక్కడా అదే జరిగింది. కాకపోతే పెద్దకాంట్రాక్టర్లెవరూ మునుపటివలె ఇలాంటి అనామత్ ఖాతాల జోలికి రావడంలేదు. ఎందుకంటే తెలంగాణా ఆర్అండ్‌బి గల్లా నిండుకున్నందున మొఖం చాటేస్తున్నారు. మొహమాటాలను వదిలేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో స్థానిక ఇంజనీర్లకు సంకట పరిస్థితి ఎదురైంది. ఎలాగైనా ఈ సప్టా పూర్తిచేయాలని, అందుకు ఎవరో ఒక బకరాని చూడమని పై అధికారులు ఓపక్కగుడ్లుపెద్దవి చేస్తున్నారు. క్షేత్రస్థాయిలోనేమో అలా బుక్కవడానికి ఎవరూ సిద్ధంగా లేరు. దీంతో డిఇఇ-ఎఇ లు కొన్నాళ్ళు మానసికంగా నలిగిపోయి, చివరికి "తుమ్మల నాగేశ్వరరావు" అనే ఒక చిరుగుత్తేదారుని వలేసి పట్టారు. అతనితో రూ.5.90 లక్షల విలువైన పనిచేయించారు. ఇది అంతకుముందే ఉన్న చప్టా కనుక, ఇక్కడ డైవర్షన్‌కి అవకాశం లేదుకనుక, పైపులు వేసి రోడ్డుని పునరుద్ధరించారు. జిఎస్‌టి-సీనరేజి తదితరాలు పోను ఆ పేద కాంట్రాక్టర్‌కి రూ.3.75లక్షల బిలు్ల రావాలి. 22 మాసాలుగా దీనికోసం ఆ బాధితుడు చెప్పులరిగేలా తిరుగుతున్నారు. కనపడ్డ ఉన్నతాధికారికల్లా లిఖితపూర్తక విజ్ఞప్తులు చేసుకుంటున్నారు. పరి ప్ర్కుతిలో కలెక్టర్ స్థానంలో ఉండే పర్యవేక్షకుల వదా్ద ఇదేగోడు. అబ్బే ఎవ్వరికీ కనికరం లేదు. పైగా ఇదే డిపార్ట్‌మెంట్‌కి చెందిన ఓ ఉన్నతాధికారి ఈ విషయంలో చాలా బాధ్యతారాహిత్యంతో ప్రవర్తించారని బాధితుడు వాపోతున్నారు. " ఈ పనికి టెండర్ ఉందా ? మీకు అగ్రిమెంట్ ఉందా ? ఎక్కువ మాట్లాడొద్దు" వంటి వంకర టింకర ప్రశ్నల్ని వేసినట్లు వాపోయారు. వరదలకు దెబ్బదిన్న పనులను చక్కదిద్దడానికి టెండర్లు పిలిచి, అగ్రిమెంట్లు కుదుర్చుకుని ఎప్పుడో తాపీగా ఆ పనులు చేయరనే విషయం పెద్దసార్‌కి తెలియక కాదు. అదోరకమైన మానసికదౌర్భల్యం. ఇక్కడ ఇంకో విషయాన్ని చెప్పాలి. సప్టా కొట్టుకుపోయినప్పుడు పత్రికల్లో వార్తలొస్తే, తక్షణం బాగుచేయాలని తాఖీదు లిచ్చింది కూడా ఈ సారేనట. ఏరుదాటాక బోడి మల్లయ్య అన్న సామెతలా.,ఆయన పని పూర్తయిపోయిందిగా.,పోతే పోయేది నిరుపేద కాంట్రాక్టరేగా. ఇది ఈ శాఖలోని అనాగరిక పోకడలు. పెద్దకాంట్రాక్టర్లెవరూ పట్టించు కోకపోతే.,ఏదో ఒక చిన్న వ్యక్తి తమ పరువుకా పాడాడనే కనికరం లేకుండా ఇలా వ్యవహరిం చడాని ్న ఎవ్వరూ హర్షించరు. ఇప్పటికైనా యం త్రాంగం స్పందించి కనీసం జిల్లాకలెక్టర్ దృష్టికయినా తెచ్చి, ఏదో ఓ గ్రాంటు తెప్పించి ఆ పేదకిస్తే ఆ కుటుంబం ఉసురు తగలకుండా ఉంటుంది. కానీ ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళితే మరి ఇన్నాళ్ళూ ఏం చేశారని అంటారేమోననే భయం. ఈ సమస్యకు పరిష్కారం ఎలా మరి ? ఇప్పటికే ఆర్అండ్‌బి లో పనులంటే గుత్తేదారులు జడిసిపోతున్నారు. బాబోయ్ వీటి జోలికి మేము రామని పారిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ సమస్యకు ఏదో ఒక పరిష్కారం చూపకుంటే మనమంతా పాతరాతి యుగం నాటి కాలానికి వెనక్కివెళ్ళి బతకడం మేలనే భావనలు వ్యక్తమవుతున్నాయి.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం ప్రభుత్వానికి ఇష్టం లేదు



**-ఉద్దేశపూర్వకంగానే కాలయాపన**
**-అన్ని జిల్లాల్లో లేని అనుమతులు ఖమ్మంలోనే ఎందుకు ?**
**-ముఖ్యమంత్రి హామీ మేరకు జర్నలిస్టులందరికీ ఉచితంగా ఇండ్ల స్థలాలు ఇవ్వాలి**
**-30 లోపు అధికారిక స్పందన రాకుంటే ఆందోళన చేపడతాం**
**- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**ఖమ్మం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం ప్రభుత్వానికి ఇష్టం లేకనే ఉద్ధేశపూర్వకంగానే కాలయాపన చేస్తున్నదని, ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు ఇలాఖాలతో పాటు అన్ని జిల్లాల్లో లేని అనుమతులు ఖమ్మంలోనే ఎందుకని, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ప్రకారం వెంటనే జర్నలిస్టులందరికీ ఉచితంగా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వ రరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మంలోని సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల విషయంలో తెలంగాణ రాక ముందు హామీలు ఇచ్చారని, తెలంగాణ వచ్చినాక గత పది సంవత్సరాలుగా హామీలు ఇస్తున్నారే కానీ సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు. పాత్రికేయ సంఘాలు చాలా కాలంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని, అదే విధంగా సిపిఎం పార్టీ కూడా అనేక సందర్భాల్లో ఈ సమస్య ప్రస్తావించామని, జర్నలిస్టుల సమస్యల కోసం జిల్లా వ్యాప్తంగా ధర్నా కార్యక్రమం నిర్వహించామని, సిపిఎం పార్టీ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యపై ధర్నా చేసిన రోజే అనేక సంఘాలు సంఘీభావం తెలిపాయని అన్నారు. ప్రభుత్వం నుండి కూడా హామీ ఇచ్చారని, రెండు జర్నలిస్టు మహాసభల్లో పాల్గొని అధికార పార్టీ ఎమ్మె ల్యేలు, జిల్లా మంత్రి హామీ ఇచ్చారని, మూ డు నెలల్లో సమస్య అయిపోతుందని అన్నా రని తెలిపారు. ఖమ్మం బీఆర్ఎస్ ఆవిర్భావ సభ జరిగిందని, సభలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇచ్చామని, ఆ సభలో సిఎం మాట్లాడుతూ కోర్టులో ఆటంకాలు తొలిగి పోయాయని, జిల్లా కేంద్రంతో పాటు జిల్లా అంతటా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సభలోనే మంత్రులు హరీష్‌రావు, హరీష్‌రావులకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. పది నెలలు కావస్తున్నా ఇంకా కార్యచరణ దాల్చలేదని, మొదట ఐదు ఎకరాలు, తరు వాత 23 ఎకరాలు ముఖ్యమంత్రి ఆదేశలు ఇచ్చినా ఆగిపోయాయని, అసలు ఎప్పుడిసానతరో తెలియని ప రిస్థితి ఉందని, ఇండ్ల స్థలాల కోసం జర్నలిస్టులు, వాళ్ల కుటుంబ సభ్యులు కళ్లల్లో ఒత్తులేసుకొని ఇండ్ల స్థలాలు ఎప్పుడొస్తాయోనని ఎదురుచూస్తున్నారని తెలి పారు. ఎన్నికల సమయం దగ్గర పడిందని, ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తే ఇండ్ల స్థలాలు ఇవ్వడం సాధ్యం కాదని, ఎన్ని కలు అయిపోయిన తర్వాత హామీలు ఇచ్చి నవారు, వా గ్దానం చేసినవారు ఉంటారనే గ్యారెంటీ లే దని, మళ్లీ సమస్య మొదటికి వచ్చే అవకాశం ఉందని అన్నారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం ప్రభుత్వానికి ఇష్టం లేకనే ఆలస్యం జరుగుతోందని ఆరోపించారు. అనేక జిల్లాల్లో చాలా చోట్ల జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చారని తెలిపారు. ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు ఇలాఖాలో కూడా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చారని అన్నారు. అక్కడ లేని సమస్య ఇక్కడ ఎందుకు ఉంటుందని ప్రశ్నించారు. అందుకనే ఉద్ధేశ్యపూర్వకంగానే బీఆర్ఎస్ ప్రభుత్వం పైకి మాటలు చెప్పినా.. జర్నలిస్టులందరికీ హామీ ఇచ్చి, వాగ్ధానం చేసి మభ్యపెడుతూనే కాలయాపన చేస్తున్నారని ఆరో పించారు. చిత్తశుద్ధితో ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని అర్థమవుతుందని అన్నారు. ఎకరం భూమి రిజి స్ట్రేషన్ వాల్యూ రూ. 5 లక్షల కంటే ఎక్కడా లేదని, బహిరంగ మార్కెట్‌లో ప్రైవేట్ భూములు ఎకరానికి రూ. 3 కోట్ల నుండి 5,6 కోట్లు ఉందని, కానీ ఆ భూ మి రిజిస్ట్రేషన్ వాల్యూ రూ. 4 లక్షలే ఉందన్నారు. అ యినా ప్రభుత్వ భూమికి అంత వాల్యూ ఏంటని, కుం టి సాకులు తప్ప మరేమీ లేదన్నారు. ప్రభుత్వం జా ప్యం చేయకుండా కుంటి సాకులు చెప్పకుండా నిజా యితీ ఉంటే, చిత్తశుద్ధి ఉంటే జర్నలిస్టులను ఆదుకో వాలనే ఆలోచన ఉంటే ఆలస్యం చేయకుండా వెంటనే ఉచితంగా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు. ఈ నెల 30వ తేదీ లోపు స్పందన రాకుంటే రాజకీయ పార్టీల వారిని, ప్రజా సంఘాలను, జర్న లిస్టులను, జర్నలిస్టు సంఘాలను సమావేశపరిచి, ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రా శ్రీకాంత్, జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు వై. విక్రమ్, బండి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎర్రా శ్రీనివాసరావు, నంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

# చరణ్‌పై చర్ల పోలీసుల అక్రమ కేసు

## అరెస్టును నిరసిస్తున్నాం

**: సిపిఎం ఎల్ ప్రజాపంథా**

**ఖమ్మం,సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**

గొత్తికోయల సమస్యలపై రేపు భద్రాచలంలో సిపిఐఎంఎల్ ప్రజాపంథా ప్రదర్శన తలపెట్టింది. వారినీ పౌరులుగా గుర్తించాలని, వారికి పోడు హక్కులతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్. ఈ డిమాండ్స్ మీద ప్రచురించిన కరపత్రాలను పంచుతూ, రేపటి కార్యక్రమానికి తరలిరావాలని,ప్రచార కార్యక్రమం నిర్వహిసునతన్న సిపిఐఎంఎల్ ప్రజాపంథా భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ కొండా చరణ్‌ను చర్ల మండల పోలీసులు అరెస్టు చేసి, కావాలని బాంబులు, ఏదో వస్తువులు పోలీసులే తెచ్చి పెట్టి మావోయిస్ట్ అని అబద్ధపు కేసు నమోదు చేసి జైలుకు పంపించారు. పోలీసుల అక్రమ కేసును, అరెస్టును సిపిఐఎంఎల్ ప్రజాపంథా తెలంగాణ రాష్ట్ర కమిటీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నాం. సిపిఐఎంఎల్ ప్రజాపంథా నాయకున్ని, డివిజన్ కార్యదర్శిని మావోయిస్టు అని కేసు మోపడం భద్రాద్రి పోలీసుల అక్రమ వ్యవహారాలకు నిదర్శనం. డివిజన్ కార్యదర్శినీ ఇలా చేస్తే ఇక సామాన్యులపై మోపే కేసులు ఎంత బోగస్‌వో అర్థమవుతుంది. కామ్రేడ్ చరణ్ ఇటీవల వరద బాధితుల సమస్యలపై, చర్ల మండలం సమస్యలపై, ఇసుకు మాఫియాపై పోరాటాలు జరిపారు. పోలీసులు ఆ కక్షతోనే ఈ అక్రమ కేసు నమోదు చేశారు. దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.